ANDHRAJYOTHY
ఆంధ్రజ్యోతి
అన్నమయ్య
జిల్లా వార్తలు
3
మంగళవారం 5 మార్చి 2024


నిందితుడి అరెస్టు చూపుతున్న డీఎస్పీ ప్రసాద్‌రెడ్డి

కళాశాల భూమి ఆక్రమణ


ఆక్రమణకు భూమి చదును చేస్తున్న ఎక్స్‌కవేటర్‌ను అడ్డుకుంటున్న విద్యార్థినులు

- ధైర్యంగా అడ్డుకున్న విద్యార్థినులు
- ఎక్స్‌కవేటర్‌తో సహా వెనుదిరిగిన ఆక్రమణదారులు
- సమాచారంతో ఘటనా స్థలానికి కిశోర్‌కుమార్ రెడ్డి
- రెండెకరాల భూమి విలువ రూ.8 కోట్లు

కలికిరి, మార్చి 4: స్థానిక ప్రభుత్వ సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలోని మహిళా డిగ్రీ కళాశాలకు కేటాయించిన భూమిని ఆక్రమించి ఇళ్లు నిర్మించుకోవడానికి చేసిన ప్రయత్నాలు విఫలమయ్యాయి. కళాశాల విద్యార్థినులు ధైర్యంగా ముందుకొచ్చి భూమి చదును చేస్తున్న ఎక్స్‌కవేటర్‌కు అడ్డుపడటంతో వైసీపీ ముఖ్య నాయకుల ప్రోద్బలంతో ఆక్రమణకు ప్రయత్నించిన ఆక్రమణదారులు వెనుదిరిగారు. సోమవారం జరిగిన ఈ సంఘటనకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి. రాష్ట్రం మొత్తం మీద కృష్ణా జిల్లాలోని కంచికచెర్ల, ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని కలికిరిలో రెండు ప్రభుత్వ మహిళా రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాలలు 2013లో మంజూరయ్యాయి. భవనాలకు అవసరమైన భూమి, భవనాలు లేకపోవడంతో దాదాపు నాలుగేళ్లు చిత్తూరులోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఈ రెసిడెన్షియల్ కళాశాల తరగతులను నిర్వహించారు. అనంతరం టీడీపీ అధికారంలో ఉండగా 2018 శాశ్వత భవన నిర్మాణాలు పూర్తయి ఇక్కడికే కళాశాలను తరలించారు. ఈ కళాశాలకు సర్వే నెంబరు 1149లో 8.83 ఎకరాలు, 621లో 7 ఎకరాలు మొత్తం 15.83 ఎకరాలు కేటాయించారు. ఇందులో కళాశాల భవనాలకు 8.33 ఎకరాలు పోనూ ఇంకా 7 ఎకరాలు మిగిలింది. ఇందులో కొంత స్థలం అంజనేయస్వామి ఆలయానికి వదిలేశారు. మిగిలిన భూమిలో ఆట స్థలం, ఆడిటోరియం తదితర తదితర నిర్మాణాల ప్రతిపాదనలు నిధుల కొరత కారణంగా ఐదేళ్లుగా ముందుకు సాగలేదు. ఈలోగా నాలుగ లేన్ల జాతీయ రహదారి విస్తరణ పనులు డిగ్రీ కళాశాలకు ఆనుకునే జరగడంతో భూమి విలువ అమాంతం రూ.కోట్లకు చేరుకుంది. ఎకరా ధర కనీసం రూ.4 కోట్లుగా చెబుతున్నారు. భూమి విలువ అమాంతం పెరగడంతో సమీపంలోని నర్రావాండ్లపల్లె గ్రామస్థులు ఇందులో రెండెకరాలు తమకు ఇళ్ల స్థలాల కోసం కేటాయించాలని ఎమ్మెల్యేని కోరుతూ వచ్చారు. విషయం తెలుసుకున్న అప్పటి జిల్లా కలెక్టరు గిరీషా ఆరు నెలల క్రితం కళాశాలను సందర్శించి కళాశాలకు ఈ భూమి అవసరమని తేల్చి వెంటనే భూమి చుట్టూ కంచె వేయించేందుకు ప్రతిపాదనలు పంపాల్సిందిగా ప్రిన్సిపాల్‌ను ఆదేశించారు. ఇక్కడా నిధులు విడుదల కాకపోవడంతో కంచె వేసే పని కంచికి చేరింది. ఇక ఎన్నికలు రానున్న నేపథ్యంలో నర్రావాండ్లపల్లె గ్రామస్థులు వైసీపీ ముఖ్య నాయకులపై ఇళ్ల స్థలాల కోసం ఒత్తిడి పెంచారు. దీంతో ముందు కళాశాల స్థలంలో ఇళ్లు కట్టుకుంటే అనంతరం తిరిగి వైసీపీ ప్రభుత్వం వచ్చిన తరువాత పట్టాలు జారీ చేస్తామని హామీ ఇవ్వడంతో గ్రామస్థులు సోమవారం ఎక్స్‌కవేటర్‌తో చదును చేసే కార్యక్రమం చేపట్టారు. దీనిని నిలువరించడానికి కళాశాల ప్రిన్సిపాల్ తదితరులు చేసిన ప్రయత్నాలు విఫలమయ్యాయి. నియోజకవర్గ నేత ప్రోద్బలం, హామీతోనే తాము భూమి స్వాధీనం చేసుకుంటున్నట్లు గ్రామస్థులు వాదనకు దిగడంతో వెనుదిరిగారు. విషయం తెలుసుకుని ఆగ్రహించిన కళాశాల విద్యార్థినులు మూకుమ్మడిగా ఆక్రమిత స్థలం వద్దకు వచ్చి అడ్డుకున్నారు. విద్యార్థినులు పట్టుబట్టి భీష్మించుకోవడంతో చేసేది లేక ఆక్రమణదారులు వెనుదిరిగారు. సమాచారం అందుకున్న వాల్మీకిపురం, కలికిరి పోలీసులు ఘటనా స్థలికి చేరుకుని విద్యార్థినులకు అండగా నిలిచి ఆక్రమణదారులు తిరిగి రాకుండా చూసుకుంటామని హామీ ఇవ్వడంతో తరగతులకు వెళ్లిపోయారు. ఎక్స్‌కవేటర్‌ను స్వాధీనం చేసుకునేందుకు పోలీసులు ఆరా తీస్తున్నారు.

రాబోయే తరాల వారి కోసం భూమిని కాపాడతాం

మా కోసమే కాదు.. రానున్న తరాల విద్యార్థినుల కోసం ఈ భూమిని కాపాడుకుంటామని, ఎవరినీ ఇందులో అడుగుపెట్టనీయమని పలువురు విద్యార్థినులు స్పష్టం చేశారు. సంఘటన అనంతరం మీడియాతో మాట్లాడుతూ మాకూ, మా తల్లిదండ్రులకు కూడా ఓట్లున్నాయనే విషయాన్ని గుర్తెరగాలని వారు స్పష్టం చేశారు. ఓట్ల రాజకీయం కోసం విలువైన కళాశాల భూమిని పణంగా పెట్టేందుకు తాము అంగీకరించబోమని, ఎంత వరకైనా వెళతామని కూడా ధీమా వ్యక్తం చేశారు. వాళ్లు 30 మంది ఉంటే మేము 300 మంది ఉన్నారన్న విషయం గుర్తుంచుకోవాలన్నారు.

వైసీపీ నాయకుల ఆగడాలకు హద్దు లేదు

కాగా ఈ గొడవకు సంబంధించిన సమాచారంతో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నల్లారి కిశోర్‌కుమార్ రెడ్డి సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు తెలుసుకున్నారు. వెంటనే తహసీల్దారు, ఆర్డీవోలతో మాట్లాడారు. కళాశాల భూమిలో ఒక ఇంచి ఆక్రమణకు గురైనా అధికారులదే బాధ్యతని స్పష్టం చేశారు. వైసీపీ నాయకుల ఆక్రమణలకు హద్దు లేకుండా పోతోందని, పీలేరు సంస్కృతిని కలికిరిలోకి పాకించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కళాశాల భూమి కోసం, భవనాల నిర్మాణాల కోసం తాము ఎంతగా కష్టపడిందీ చెప్పుకొచ్చారు. ఓట్ల కోసం చదువుకుంటున్న ఆడబిడ్డల భూమిని ఆక్రమించడం ఎంతవరకు సమంజసమని ఆయన అధికారులను నిలదీశారు. ఓట్లు కావాలంటే స్వంత భూములు పంచి పెట్టాలని సూచించారు. వైసీపీ తిరిగి అధికారంలోకి వస్తే ప్రజల భూములను కూడా వదలరనీ తాను ముందు నుంచీ చెబుతున్నానని, ఇప్పుడు అదే నిజమని తేలిపోతోందని కిశోర్‌కుమార్ రెడ్డి తెలిపారు. ధైర్యంగా ముందుకొచ్చి తమ భూమిని కాపాడుకున్న కళాశాల ఆడబిడ్డల ధైర్యాన్ని ఆయన ప్రశంసించారు. వీరి ధైర్య సాహసాలు అందరికీ స్ఫూర్తినివ్వాలని కోరారు.


ఖాళీగా వున్న మహిళా డిగ్రీ కళాశాల భూమి


ఘటనా స్థలం నుంచి రెవెన్యూ అధికారులతో ఫోన్‌లో మాట్లాడుతున్న నల్లారి కిశోర్‌కుమార్ రెడ్డి

తల్లిదండ్రులపై దాడి చేసిన కుమారుడి అరెస్టు

- వివరాలు వెల్లడించిన డీఎస్పీ ప్రసాద్‌రెడ్డి

మదనపల్లె, మార్చి 4: ఆస్తి పంపకం విషయంలో తల్లిదండ్రులపై విచక్షణారహితంగా దాడి చేసిన కుమారుడిపై కేసు నమోదు చేసి అరెస్టు చేసినట్లు డీఎస్పీ ప్రసాద్‌రెడ్డి తెలిపారు. స్థానిక టూటౌన్ పోలీస్‌స్టేషన్‌లో సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆ వివరాలను వెల్లడించారు. డీఎస్పీ కథనం మేరకు.. బి.కొత్తకోట మండలం గుంతవారిపల్లెకు చెందిన పెద్దకాము లక్ష్మమ్మ, పెద్దకాము వెంకటరమణారెడ్డి దంపతులకు ఇద్దరు కుమారులు. వీరు ప్రస్తుతం మదనపల్లె పట్టణం నీరుగట్టువారిపల్లె సమీపంలోని అయోధ్యనగర్‌లోని చిన్న కుమారుడు పి.శ్రీనివాసులురెడ్డి వద్ద ఉంటున్నారు. శ్రీనివాసులురెడ్డి స్థానికంగా చేనేత మగ్గం పనులు చేసుకుంటూ జీవిస్తున్నాడు. ఈ క్రమంలో తల్లిదండ్రులు సంపాదించిన అయిదు ఎకరాల భూమిని అన్నదమ్ములకు చెరో సగం రాసివ్వాలని నిందితుడు ఇబ్బంది పెడుతున్నాడు. సగం భూమి తన అధీనంలో ఉన్నా రికార్డుల పరంగా తన పేరున రాయించి ఇవ్వాలని కుమారుడు తల్లిదండ్రులపై ఒత్తిడి చేసేవాడు. ఈ క్రమంలో శనివారం సాయంత్రం ఇంటివద్ద ఉన్న తల్లిదండ్రులపై విచక్షణారహితంగా దాడి చేశాడు. మొదట కట్టెలతో తర్వాత చేతితో కొట్టి, కాళ్లతో తన్ని తీవ్రంగా గాయపరిచాడు. దీనిని గమనించిన స్థానికులు వీడియో తీసి సోషల్ మీడియాలో వైరల్ చేశారు. దీనిపై స్పందించిన పోలీసులు బాధితులను స్థానిక జిల్లా ఆసుపత్రికి తరలించి చికిత్స చేయించారు. అనంతరం కర్నూలు రేంజ్ డీఐజీ, ఎస్పీ కృష్ణారావు ఆదేశాల మేరకు టూటౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఇందులో భాగంగా నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు డీఎస్పీ వివరించారు. ఇందులో టూటౌన్ సీఐ యువరాజ్, ఎస్సైలు ఇనయతుల్లా, వెంకటసుబ్బయ్య పాల్గొన్నారు.

పకడ్బందీగా పదో తరగతి పరీక్షలు

- అవగాహన సదస్సులో డీఈవో శివప్రకాశ్‌రెడ్డి

రాయచోటి టౌన్, మార్చి 4: పదో తరగతి పబ్లిక్ పరీక్షలను అత్యంత పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా విద్యాశాఖ అధికారి శివప్రకాశ్‌రెడ్డి తెలిపారు. సోమవారం రాయచోటి పట్టణంలోని సాయిశుభ కల్యాణ మండలంలో పదవ తరగతి పరీక్షలపై అవగాహన సదస్సు నిర్వహించారు. సదస్సులో డీఈవోతో పాటు తిరుపతి ఉప విద్యాశాఖ అధికారి ఆనంద్‌రెడ్డి, మదనపల్లె ఉప విద్యాశాఖ అధికారి శ్రీరామ్‌పురుషోత్తం, ఏడీ ప్రసాద్‌బాబు, డీసీఈబీ సెక్రటరీ నాగమునిరెడ్డి, ఏఎంవో సుంకర రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డీఈవో చీఫ్ సూపరిండెంట్స్, డిపార్టుమెంట్‌ల ఆఫీసర్స్ మండల విద్యాశాఖ అధికారులనుద్దేశించి మాట్లాడుతూ ఈనెల 18 నుంచి 30వ తేదీ వరకు పదో తరగతి పరీక్షలు జరగనున్నాయని, ఈ సంవత్సరం ఏడు పేపర్లు మాత్రమే ఉంటాయని తెలిపారు. ఫిజికల్ సైన్స్, బయోలాజికల్ సైన్స్ ఒక్కొక్కటికి 50 మార్కులకు ఉంటాయని, పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని, ఎటువంటి అవకతవకలకు పాల్పడకుండా విద్యార్థులందరూ స్వేచ్ఛగా పరీక్షలు రాయాలని సూచించారు. తిరుపతి ఉపవిద్యాశాఖ అధికారి ఆనందరెడ్డి మాట్లాడుతూ ఈసారి పదవ తరగతి పరీక్షల ప్రశ్నపత్రాలు సీరియల్ నెంబర్ కలిగి ఉంటాయని, ఏ విద్యార్థికి ఏ సీరియల్ నెంబరు వచ్చింది తెలుస్తుందన్నారు. కావున ఏ పేపర్ అయినా బయటికి వస్తే ఆ పేపరు ఏ విద్యార్థికి చెందినదనే విషయం సులభంగా తెలుసుకోవచ్చునన్నారు. కావున పిల్లలు ప్రశ్నా పత్రాలు బయటకు పంపకుండా జాగ్రత్తగా చూసుకోవాలన్నారు. మదనపల్లె ఉప విద్యాశాఖాధికారి శ్రీరామ్‌పురుషోత్తం మాట్లాడుతూ ప్రశ్నా పత్రాలు ట్రాన్స్‌పోర్ట్ సమయంలో జాగ్రత్త వహించాలని, జవాబుపత్రాల ప్యాకింగ్ సమయంలోనూ జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. అనంతరం డీసీఈబీ సెక్రటరీ నాగమునిరెడ్డి మాట్లాడుతూ చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్టుమెంట్ ఆఫీసర్స్ సమయపాలన పాటిస్తూ ప్రభుత్వ ఆదేశానుసారం విద్యార్థులకు సమయానికి ప్రశ్నాపత్రాలు చేరే విధంగా చూడాలని తెలిపారు. అనంతరం ఏఎంవో రామకృష్ణ, పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పరీక్ష విధానంపై అందరికీ అవగాహన కలిగించారు.


సదస్సులో మాట్లాడుతున్న జిల్లా విద్యాశాఖ అధికారి శివప్రకాశ్‌రెడ్డి

సుందరంగా మంగంపేట ఆర్‌ఆర్-5 లేఅవుట్

- లేఅవుట్‌లో అన్ని మౌలిక వసతులు
- కలెక్టర్ అభిషిక్త్ కిశోర్

ఓబులవారిపల్లె, మార్చి 4: మంగంపేట ముంపు బాధితులకు కేటాయించిన ఆర్‌ఆర్-5 లేఅవుట్ అత్యంత సుందరంగా తీర్చిదిద్దుతామని కలెక్టర్ అభిషిక్త్ కిశోర్ తెలిపారు. సోమవారం మండలంలోని మంగంపేట గ్రామ పంచాయతీ కాపుపల్లి, అరుంధతివాడ,, హరిజనవాడ ముంపు బాధితులకు కేటాయించిన ఆర్‌ఆర్-5 లేఅవుట్‌ను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మంగంపేట ముంపు బాధితులకు ప్రభుత్వపరంగా పూర్తి సహాయ సహకారాలు అందించి ఆదుకుంటామని తెలిపారు. మంగంపేట గ్రామ పంచాయతీ కాపుపల్లి, అరుంధతివాడ, హరిజనవాడ గ్రామాలలో గ్రామస్థుల కోరిక మేరకు లేఅవుట్‌లో అన్ని మౌలిక వసతులు కల్పించి సుందరంగా తీర్చిదద్దుతామన్నారు. లేఅవుట్‌లో సీసీ రోడ్లు, డ్రైనేజీ, స్కూల్ బిల్డింగ్, శ్మశానం, పార్క్ తదితర మౌలిక వసతులన్నీ కల్పిస్తామన్నారు. నీటి సమస్య తలెత్తకుండా ఉండేందుకు ప్రతి ఇంటికి కుళాయి కనెక్షన్ ఇస్తామన్నారు. ప్రస్తుతం రోడ్ల నిర్మాణ పనులు జరుగుతున్నాయని ఇక్కడ జరిగే ప్రతి పని క్వాలిటీగా ఉండాలని అధికారులకు సూచించారు. కాలనీలలో విశాలమైన రోడ్లు, ఇరువైపులా గ్రీనరీ ఏర్పాటు చేసి పచ్చదనాన్ని పెంపొందిస్తామని తెలిపారు. అనంతరం కలెక్టర్ బెరైటీస్ గనులను పరిశీలించారు. కార్యక్రమంలో ఆర్డీవో మోహన్‌రావు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ లీలారాణి తదితరులు పాల్గొన్నారు.


మంగంపేట గనుల వద్ద మ్యాప్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్ అభిషిక్త్ కిశోర్

ఈవీఎం స్ట్రాంగ్ రూములకు పటిష్ట భద్రత : కలెక్టర్

రైల్వేకోడూరు, మార్చి 4: ఈవీఎం స్ట్రాంగ్ రూముల భద్రత పటిష్టంగా ఉండాలని కలెక్టర్ అభిషిక్త్ కిశోర్ అధికారులను ఆదేశించారు. సోమవారం రైల్వేకోడూరు మండలంలోని అనంతరాజుపేట ఉద్యాన యూనివర్సిటీలో ఏర్పాటు చేయనున్న ఈవీఎం స్ట్రాంగ్ రూములను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్ట్రాంగ్ రూముల భద్రత అత్యంత పటిష్టంగా, పకడ్బందీగా ఉండాలని అధికారులను ఆదేశించామని తెలిపారు. చిన్న పొరపాటు కూడా జరగకుండా ఉండాలని అధికారులకు సూచించారు. అనంతరాజుపేట ఉద్యాన యూనివర్సిటీలో విశాలమైన గదులు ఉన్నాయన్నారు. ఈ ప్రాంతంలో ఈవీఎం లను భద్రతపరిచేందుకు అనుకూలమైన గదులు ఉన్నాయన్నారు. గత ఎన్నికల అనుభవాలను దృష్టిలో ఉంచుకుని ఎటువంటి పొరపాట్లు జరగకుండా ఉండాలన్నారు. ఈవీఎంలు భద్రపరిచిన తర్వాత ఉద్యాన కళాశాలలోకి ఇతరుల ప్రవేశం ఉండకూడదన్నారు. స్ట్రాంగ్ రూములలో భద్రత గురించి పోలీసు అధికారులు మరింత జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. స్ట్రాంగ్ రూములకు వచ్చి పోయే దారులలో బారికేడ్లు పకడ్బందీగా ఉండాలని అధికారులకు సూచించారు. అనంతరం పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. కలెక్టర్ వెంట రైల్వేకోడూరు ఎన్నికల అధికారిణి లీలారాణి, తహసీల్దార్ శివరాముడు, డిప్యూటీ తహసీల్దార్ సిద్ధేశ్వర్‌రావు, మండల సర్వేయర్ సుదర్శన్, రైల్వేకోడూరు సీఐ టి.బాబు, ఉద్యాన యూనివర్శిటీ అసోసియేట్ డీన్ కె.గోపాల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మహిమాన్వితం మల్లయ్య కొండ


- ప్రసిద్ధి గాంచిన పురాతన శైవక్షేత్రం
- రేపటి నుంచి మహాశివరాత్రి ఉత్సవాలు


మల్లయ్యకొండలోని మల్లికార్జునస్వామి ఆలయం

తంబళ్లపల్లె, మార్చి 4: తంబళ్లపల్లె మండల కేంద్రానికి సమీపంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మల్లయ్యకొండపై కొలువైన భ్రమరాంబ సమేత మల్లికార్జునస్వామి భక్తులు కోరిన కోర్కెలు తీర్చే కొంగు బంగారంగా విరాజిల్లుతున్నాడు. శ్రీశైలం తర్వాత దక్షిణ కైలాసంగా పేరొందిన మల్లయ్యకొండ జిల్లాలోనే అత్యంత ప్రసిద్ధిగాంచిన పురాతన శైవక్షేత్రాల్లో ఒకటిగా పేరుగాంచింది. సముద్రమట్టానికి సుమారు 1500 అడుగుల ఎత్తులో మల్లయ్యకొండ, ఇనుముకొండ, సాధుకొండల సముదాయాల్లో వెలసిన మల్లికార్జునస్వామి పురాతన ఆలయం గతంలో విజయనగరాధీశులు దేవరాయ-1 ధన సహాయంతో ఏకిలదొరలచే నిర్మించినట్లు చరిత్ర చెబుతోంది. కాగా రెండేళ్ల క్రితం సుమారు రూ.3 కోట్ల అంచనాతో మల్లయ్యకొండ ఆలయాన్ని దాతల సహాయంతో పునర్నిర్మించారు. అలాగే మల్లయ్యకొండ పైకి పూర్తి స్థాయిలో సుమారు 9 కిలో మీటర్ల మేర రూ.7 కోట్ల నిధులతో తారురోడ్డు సౌకర్యం కల్పించారు. అంతేకాకుండా కొండపైన భక్తులకు వసతి కొరకు భవనాలు, శాశ్వత తాగునీరు కొరకు ట్యాంకులు, మల్లయ్యకొండ కింద అంజనేయస్వామి ఆలయం, వినాయక స్వామి ఆలయాలు నిర్మాణంలో ఉన్నాయి. ప్రతి ఏటా మహాశివరాత్రి ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తారు. మహాశివరాత్రి ఉత్సవాల సమయంలో రెండు తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా పొరుగు రాష్ట్రాలైన కర్నాటక, తమిళనాడు ప్రాంతాల నుంచి వేల సంఖ్యలో భక్తులు కొండకు వచ్చి స్వామి వారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకుంటారు. శివరాత్రి పర్వదినాన కొండకు వచ్చే వేల మంది భక్తులకు పదిహేను సంవత్సరాలుగా మల్లికార్జున సేవా సమితి (అన్నదాన ట్రస్ట్) సభ్యులు మద్దాభక్తుని బావి వద్ద ఉచిత అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నారు.

రేపటి నుంచి మహాశివరాత్రి ఉత్సవాలు

శ్రీశైలం తర్వాత మల్లయ్యకొండపై మహాశివరాత్రి ఉత్సవాలను వైభవంగా నిర్వహిస్తారు. ఈనెల 6 నుంచి 9వ తేదీ వరకు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ పాలకమండలి చైర్మన్ కేఆర్ మల్‌రెడ్డి, ఈవో రమణ తెలిపారు. 6న స్వామి వారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, 7న గురువారం ప్రత్యేక పూజలు ఉంటాయి. 8వ తేదీ ఉదయం 5 గంటల నుంచి ప్రత్యేక అభిషేకాలు, సహస్రనామార్చన, సాయంత్రం 6 గంటలకు కల్యాణోత్సవం అనంతరం రాత్రి 12 నుంచి శనివారం తెల్లవారుజాము 4 గంటల వరకు స్వామి వారి మెరవణి అనంతరం స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించనున్నట్లు పాలకమండలి వారు తెలిపారు.



వీరన్న గెవి

మల్లయ్యకొండ ఆలయ స్థల పురాణం

విజయనగర మహారాజు, వీరదేవర మహారాయల కాలంలో మల్లయ్యకొండ అడవి (చిత్రకూట అడవి)లో మల్లయ్య, ఎల్లయ్య అనే శివ భక్తులు ఆవులు కాస్తూ ఉండేవారు. ఒక రోజు మధ్యాహ్న భోజనం అనంతరం చెట్టు కింద సేదతీరుతుండగా పెద్ద శబ్దంతో ఒక మెరుపు లాంటి అఖండ జ్యోతి సాధుకొండ పైనుంచి ఆకాశంలో వెలుగులు విరజిమ్ముతూ వచ్చి మల్లయ్యకొండలో (నేడు ఆలయమున్న స్థలంలో) లింగాకారంలో ఉద్భవించి మాయమైందట. ఈ దృశ్యం చూసి మూర్ఛపోయి లేచిన కాపరులు ఆ స్థలానికి వెళ్లి పరిశీలించగా అక్కడ శివలింగం సాక్షాత్కరించిందట. వెంటనే ఈ దృశ్యాన్ని కోటకొండ పాలెగాళ్లకు చేరవేయగా వారు రాజపురోహితులను పంపి స్థలాన్ని పరిశీలించి విజయనగరాధీశుల సహాయంతో మల్లయ్యకొండపై భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి ఆలయాన్ని నిర్మించినట్లు పెద్దలు, పురాణ గాథలు చెబుతున్నాయి. కాగా సాధుకొండలోని ఓ గెవిలో దూరిన స్వామి వారు మానవులకు కనిపించకుండా పల్లెలుక, ఎల్లెలుకలను తోడుగా పెట్టుకుని సొరంగం ద్వారా మల్లయ్యకొండలోని వీరన్న గెవి గుండా వెలుపలికి వచ్చి శివలింగ రూపంలో దర్శనం ఇచ్చారని స్థల పురాణం చెబుతోంది.

మల్లయ్యకొండపై దర్శించవలసిన ప్రదేశాలు

కొండపైన సహజసిద్ధంగా ఏర్పడిన నిచ్చెన కొండ, ఎలుక తీర్థం, భగీరథీ కొలను (కోనేరు), అంతర గంగ, అన్నబేధి అనే పంచ తీర్థములు ఉన్నాయి. వీటిలో ఊరిన నీటినే స్వామి వారి అర్చనలు, అభిషేకానికి వినియోగిస్తారు. స్వామి వారికి అభిషేకించిన నీటిని తీర్థంగా సేవిస్తే దీర్ఘకాలిక వ్యాధుల నుంచి ఉపశమనం ఉంటుందని భక్తుల ప్రగాఢ నమ్మకం. ఇంకా వీరన్న గెవి, చాకలివాని బావి, ఎర్రబావి (ఊటచలం) తదితర దర్శించవలసిన ప్రదేశాలు కొండపై ఉన్నాయి. నిచ్చెన కొండలో ఎంతటి కరువులోనైనా నీరు ఉండటం దైవమహిమగా చెప్పవచ్చు. అంతేకాకుండా దక్షిణాయనంలో ఉషోదయాన సూర్యకిరణాలు ఆలయంలోని గర్భగుడిలో శివలింగాన్ని తాకడం ఆలయ విశేషం. కొండపై గౌరమ్మకుప్ప వ్యూ పాయింట్ నుంచి తిరుమల శ్రీవారి ఆలయం కనపడుతుందని పెద్దల మాట.


అంతరగంగ

మల్లయ్యకొండ ఉత్సవాలకు పటిష్ట బందోబస్తు : డీఎస్పీ

మల్లయ్యకొండ మల్లికార్జునస్వామి మహాశివరాత్రి ఉత్సవాలకు పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేస్తునట్లు డీఎస్పీ ప్రసాదరెడ్డి తెలిపారు. సోమవారం ట్రైనీ డీఎస్పీ ప్రశాంత్‌తో కలసి బందోబస్తు ఏర్పాట్లపై మల్లయ్యకొండను సందర్శించారు. కొండపైన ఆలయం వద్ద క్యూలైన్లు, కొండ కింద వాహనాల పార్కింగ్‌కు గుర్తించిన స్థలాన్ని పరిశీలించి ఆలయ చైర్మన్ కేఆర్ మల్‌రెడ్డికి, పార్కింగ్ నిర్వాహకులకు పలు సలహాలు, సూచనలు చేశారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా గట్టి చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. అనంతరం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో విలేకరులతో మాట్లాడుతూ రానున్న అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలు సజావుగా, శాంతియుతంగా జరిగేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి ఎటువంటి వివాదాలు, తగవులు జరగకుండా నేర చరిత్ర ఉన్న వారిని ఇప్పటికే తహసీల్దార్ల వద్ద బైండోవర్ చేసినట్లు తెలిపారు. ఆయన వెంట సీఐ మధు, ఎస్ఐ శివకుమార్, కానిస్టేబుళ్లు, సిబ్బంది ఉన్నారు.


వాహనాల పార్కింగ్ స్థలాన్ని పరిశీలిస్తున్న డీఎస్పీ ప్రసాదరెడ్డి

గిఫ్టు కొట్టు.. ఓటు పట్టు

- ఓటర్లకు వైసీపీ తాయిలాలు
- రైల్వేకోడూరులో విచ్చలవిడిగా బహుమతుల పంపిణీ
- ఇంటింటికీ వలంటీర్ల చేత అందజేత



మైసూరివారిపల్లె సచివాలయానికి వాహనంలో తరలించిన గిఫ్టులు

రైల్వేకోడూరు, మార్చి 4: నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో ఓటర్లను మంచి చేసుకునేందుకు వైసీపీ నాయకులు ముమ్మరంగా తాయిలాలు ఇస్తున్నారు. ఇది రెండు రోజులుగా నడుస్తోంది. వలంటీర్ల చేత వైసీపీ బ్యాగులో చీరలు పెట్టి ఇంటింటికీ ఇస్తున్నారు. రైల్వేకోడూరు చరిత్రలో ఎన్నికలకు ముందు ఇలాంటి తాయిలాలు ఇచ్చిన దాఖలాలు లేవు. ఎన్నికల సమయంలో మాత్రమే గుట్టుచప్పుడు కాకుండా తాయిలాలు ఇస్తుంటారు. ఎన్నికల నోటిఫికేషన్ రాకముందే తాయిలాలు ఇచ్చి ప్రజలను ఆకట్టుకునేందుకు వైసీపీ బరితెగించింది. రైల్వేకోడూరు నియోజకవర్గంలో ఉన్న సచివాలయాలకు బహుమతులు చేర్చుతున్నారు. అక్కడి నుంచి గ్రామాలకు వలంటీర్లు చేర్చుకుని ఇంటింటికీ పంపిణీ చేస్తున్నారు. ప్రతిరోజూ రైల్వేకోడూరుకు ప్రత్యేక వాహనాల్లో తాయిలాలను మూటల్లో తెస్తున్నారు. వాటిని పంచాయతీ పరిధిలోని గ్రామ సచివాలయాలకు చేరవేస్తున్నారు. నియోజకవర్గం మొత్తం మీద ఉన్న ఓటర్లకు ఒక దుస్తుల కంపెనీతో చేతులు కలిపి జీరో పర్సెంటేజీతో చీరలను కొనుగోలు చేసి వాటిని నియోజకవర్గాల వారీగా తరలిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. వాటిని కూలీల చేత సచివాలయాలకు తరలించి లెక్క చెబుతున్నారు. బహుమతులను ప్రజలకు అందించడానికి లక్షలాది రూపాయలు వైసీపీ పెద్దలు ఖర్చు చేసినట్లు తెలుస్తోంది. ప్రత్యేకంగా బ్యాగులు, అందులో చీరలు, స్వీటు బ్యాక్సులు తదితర వాటిని పెట్టి పంపిణీ చేస్తున్నారు. ఓటర్లను ప్రలోభాలకు గురి చేయడానికి తాయిలాలు ఇస్తున్నారని టీడీపీ, జనసేన నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మరోసారి ఓటర్లను వశం చేసుకోవడానికి పన్నాగం పన్నుతున్నారని టీడీపీ నాయకులు అంటున్నారు. రైల్వేకోడూరుతో పాటు ఓబులవారిపల్లె, చిట్వేలి, పుల్లంపేట, పెనగలూరు మండలాలకు కూడా బహుమతులు చేరుతున్నాయి. నాయకులు, వలంటీర్ల చేత పంపిణీ చేయించడానికి సిద్ధం చేస్తున్నారు. రైల్వేకోడూరు నియోజకవర్గంలో వైసీపీ నాయకులు తాయిలాలను ఎన్నికల నోటిఫికేషన్‌కు ముందే ఇస్తే ఎలాంటి ఇబ్బందులు ఉండవని ఇలా బరి తెగిస్తున్నారు. ఓటర్లను ఎలాగైనా ప్రలోభ పెట్టి ఓట్లు దండుకోవడానికి ఇది ఒక మార్గమని వైసీపీ నాయకులు ఎత్తుగడలు వేస్తున్నట్లు తెలుస్తోంది. ఎన్నికలు దగ్గర పడే కొద్దీ ఓటర్లను ఎలా తమ వైపు తిప్పుకోవాలని ముమ్మరంగా తాయిలాలు ఇస్తున్నారు. రెండు రోజుల్లో డబ్బులు కూడా ముందుగా ఇచ్చే అవకాశాలు ఉన్నాయని తెలుస్తోం ది. వైసీపీ నేతలు సంపాదించిన డబ్బులు ఇలా విచ్చలవిడిగా ఖర్చు చేస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. బహుమతుల బ్యాగులకు వైసీపీ రంగులతో పాటు వైసీపీ పెద్ద నాయకుల ఫొటోలు ముద్రించి ఉన్నారు. బ్యాగులు, చీరలు తదితర వాటిని మహిళలు ఆకర్షించే విధంగా తయారు చేయించారు. దీనిని ఎలా అడ్డుకోవాలని టీడీపీ, జనసేన నాయకులు ముమ్మరంగా ప్రయత్నిస్తున్నారు. కొన్నిచోట్ల ప్రజలే అడ్డుకునే పరిస్థితి కనిపిస్తోంది. రైల్వేకోడూరులో వైసీపీపై ఉన్న వ్యతిరేకతతో తాయిలాలు ఇస్తున్నారని టీడీపీ, జనసేన నాయకులు ఆరోపిస్తున్నారు. ఎన్నికల కమిషన్ జోక్యం చేసుకోవాలని ప్రతిపక్షాల నేతలు డిమాండ్ చేస్తున్నారు. కాగా సోమవారం రైల్వేకోడూరు మండలంలోని మైసూరివారిపల్లె సచివాలయానికి వాహ నంలో గిఫ్టులను తరలించారు. వాటిని పంచాయతీలో వలంటీర్లు పంపిణీ చేయడం కొసమెరుపు.

నోటిఫికేషన్ రాక ముందు ఏమీ చేయలేము

ఎన్నికల నోటిఫికేషన్ రాక ముందు ఓటర్లకు తాయిలాలు ఇస్తే ఎటువంటి చర్యలు తీసుకోలేమని రైల్వేకోడూరు ఎన్నికల అధికారి లీలారాణి తెలిపారు. నోటిఫికేషన్ వచ్చిన తర్వాత తాయిలాలు ఇస్తే దానిపై చర్యలు తీసుకుంటామని వివరించారు.

అదనంగా డబ్బులు వసూలు చేస్తున్నారు

- ధర్నాకు డ్రైవర్లు ● క్వారీలో నిలిచిపోయిన వాహనాలు



ఇసుక రీచ్ వద్ద నిలిచిపోయిన వాహనాలు, నిరసన తెలుపుతున్న డ్రైవర్లు

సిద్దవటం, మార్చి 4: మండలంలోని వంతాటిపల్లె గ్రామ పంచాయతీ పెన్నానది ఇసుక రీచ్‌లో అదనంగా డబ్బులు వసూలు చేస్తున్నారని సోమవారం డ్రైవర్లు నిరసన చేపట్టారు. రాష్ట్ర ప్రభుత్వం ఇసుక ధరలు తగ్గించామని చెబుతున్నా అదనంగా డబ్బులు వసూలు చేస్తున్నారని వాహనాల డ్రైవర్లు నిరసనకు దిగారు. ఒక ట్రాక్టర్ ఇసుక ధర ప్రభుత్వ బిల్లులో నిర్ణయించిన రేటు 2370 రూపాయలు ఉండగా వాటిపై అదనంగా 500 రూపాయలు వసూలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వాహనాలకు కంతులు కట్టలేక అవస్థలు పడుతూ ఉంటే ఇసుక మాఫియా చెలరేగిపోతుందని బిల్లుపైన ఉన్న రేటు తీసుకోకుండా అదనంగా డబ్బులు అడుగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గట్టిగా అడిగితే రోడ్ల మెయింటెనెన్స్ అని, రోడ్డుపై నీళ్లు చల్లుతున్నామని ట్రాక్టర్‌కు రూ.500, టిప్పర్‌కు అదనంగా 1500 రూపాయలు డబ్బులు వసూలు చేస్తున్నారని తెలిపారు. ఈ విషయంపై సమాచారం తెలుసుకున్న స్థానిక పోలీసులు ఇసుక రీచ్ వద్ద జరుగుతున్న నిరసన కార్యక్రమం వద్ద డ్రైవర్లకు నచ్చచెప్పి ఏదైనా సమస్య ఉంటే అధికారులకు ఫిర్యాదు చేయాలని నిరసన కార్యక్రమం చేపట్టకూడదని వారికి కౌన్సిలింగ్ ఇచ్చి అక్కడ నుంచి పంపించి వేశారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి



రిత్విక్ సాయి(ఫైల్)

సీకేదిన్నె, మార్చి 4: కడప-రాయచోటి జాతీయ రహదారిలోని గువ్వలచెరువు ఘాట్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో రిత్విక్‌సాయి (21) మృతి చెందాడు. సీకేదిన్నె సీఐ శివశంకర్‌నాయక్ వివరాల మేరకు.. కడప నుంచి ఆదివారం రాత్రి 11 గంటల సమయంలో బెంగుళూరు వెళుతున్న ఆర్టీసీ బస్సు గువ్వలచెరువు ఘాట్ మొదటి మలుపు చేరుకోగానే రాయచోటి వైపు నుంచి వస్తున్న లారీ అతివేగంగా వచ్చి బస్సును వెనుకవైపు రిత్విక్‌సాయి కూర్చున్న సీటు వద్ద ఢీకొంది. దీంతో రిత్విక్‌కు తీవ్ర రక్తగాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ ప్రమాదంలో లారీ డ్రైవర్‌తోపాటు మరో ముగ్గురికి స్వల్ప గాయాలయ్యాయి. వీరిని చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. కాగా మృతుడు రిత్విక్‌సాయి కడప ప్రకాష్‌నగర్‌కు చెందిన నాగ వెంకట శ్రీనివాసరావు కుమారుడుగా గుర్తించారు. శ్రీనివాసరావు సమాచార పౌర సంబంధాలశాఖ కడప కార్యాలయంలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇన్ఫర్మేషన్ ఇంజనీరుగా పనిచేస్తున్నారు. సీఏ చదువుతున్న కుమారుడు మృతితో శ్రీనివాసరావు కుటుంబం శోక సముద్రంలో మునిగింది.

వ్యక్తి ఆత్మహత్యాయత్నం



ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న శివశంకర్

జమ్మలమడుగు, మార్చి 4: జమ్మలమడుగు పోలీసు సబ్‌డివిజన్ కార్యాలయం వద్ద సోమవారం మధ్యాహ్నం ఫైలా శివశంకర్(52) అనే వ్యక్తి విషద్రావణం తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. కొండాపురం మండ లం పొట్టిపాడు గ్రామానికి చెందిన శివశంకర్‌కు నలుగురు సంతానం. బాధితుడికి తండ్రి చౌడప్ప, తల్లి పాపమ్మ ఉన్నారు. తల్లి పాపమ్మకు 1.50 ఎకరా పొలం ఉంది. తమ్ముడు పురుషోత్తం ఆ పొలాన్ని రిజిస్ట్రేషన్ చేయించుకునేందుకు ఏర్పాట్లు చేసుకున్నాడని కొండాపురం పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అక్కడ న్యాయం జరుగలేదని జమ్మలమడుగు డీఎస్పీ కార్యాలయానికి వచ్చి సంబంధిత అధికారితో మాట్లాడినట్లు తెలిపారు. అక్కడ ఏమి జరిగిందో కానీ బయటకు వచ్చి అప్పటికే సిద్ధంగా తెచ్చుకున్న విషద్రావణం తాగి పడిపోయాడు. అక్కడే ఉన్న కొందరు గమనించి స్థానిక ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అనంతరం మెరుగైన చికిత్స కోసం ప్రొద్దుటూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఆస్తిగొడవలకు సంబంధించి న్యాయం జరగకపోవడంతో శివశంకర్ ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్లు బాధితుని కుటుంబ సభ్యులు తెలిపారు. ఇందుకు సంబంధించి జమ్మలమడుగు డీఎస్పీ యశ్వంత్‌ను 'ఆంధ్రజ్యోతి' వివరణ కోరగా... శివశంకర్ ఆస్తి తగాదా విషయం వచ్చాడని, విచారణ చేస్తామని తెలిపామన్నారు.

మానసిక వికలాంగుడు మృతి

ముద్దనూరు మార్చి 4 : మండల కేంద్రంలోని కోడిగాండ్లపల్లె సమీపంలోని గండికోట ప్రాజెక్టుకు వెళ్లే దారిలోని వంకలో మానసిక వికలాంగుని శవం లభ్యమైనట్లు ఎస్ఐ మొయిద్దీన్ తెలిపారు. మతిస్థిమితం లేని ఇతను రెండు నెలల క్రితం కోడిగాండ్లపల్లె సమీపంలోని ఏసుకరుణాలయానికి వచ్చినట్లు తెలిపారు. బీహార్‌కు చెందిన వ్యక్తిగా గుర్తించినట్లు, దాదాపు 50 సంవత్సరాలు వయస్సు ఉంటుందన్నారు. 10 రోజుల క్రితం ఏసుకరుణాలయం ఆశ్రమం నుంచి బయటకు వెళ్లాడు. గొర్రెల కాపరుల తెలిపిన సమాచారం మేరకు ఆశ్రమం మేనేజర్ ఇమ్మానియేల్ డిసోజా అక్కడికి వెళ్లి గుర్తించారు. ఈ మేరకు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్లు ఎస్ఐ తెలిపారు.

మహిళ మెడలో బంగారు గొలుసు చోరీ

కడప (క్రైం), మార్చి 4: కడప నగరం హౌసింగ్‌బోర్డు కాలనీలో సాయంత్రం వాకింగ్ చేస్తున్న మహిళ మెడలో బంగారుగొలుసును చైన్ స్నాచర్లు లాక్కెళ్లారు. వెంటనే బాధిత మహిళ వన్‌టౌన్ పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. పోలీసుల వివరాల మేరకు..హౌసింగ్‌బోర్డు కాలనీకి చెందిన ప్రభావతమ్మ గృహిణి. ప్రతిరోజూ సాయంత్రం వేళలో వాకింగ్ చేస్తుంటుంది. ఈ క్రమంలో ఆదివారం సాయంత్రం వాకింగ్ చేస్తున్న సమయంలో ఇద్దరు యువకులు ద్విచక్ర వాహనంలో వచ్చి ఆమె మెడలోని రెండున్నర తులాల బంగారుగొలుసు లాక్కెళ్లినట్లు తెలిపారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదునట్లు పోలీసులు తెలిపారు.

మద్యం విక్రయిస్తున్న వ్యక్తి అరెస్టు

కడప (క్రైం), మార్చి 4 : కడప నగరం ద్వారకానగర్‌లో మద్యం అమ్ముతున్న వ్యక్తిని అరెస్టు చేసినట్లు వన్‌టౌన్ పోలీసులు తెలిపారు. చెన్నూరు మండలం కొండపేటకు చెందిన షేక్ సయ్యద్ మౌలానా అమ్ముతున్నట్లు సమాచారం రావడంతో అరెస్టు చేసి , అతని వద్ద నుంచి 30 క్వార్టర్ బాటిల్స్ స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

ఉరి వేసుకుని వ్యక్తి మృతి

ఖాజీపేట, మార్చి 4: ఖాజీపేట టీచర్స్ కాలనీ వెనుకభాగంలో రాజ్‌కుమార్ (28) ఉరి వేసుకుని మృతి చెందాడు. కుటుంబంలో వచ్చిన కలతల కారణంగా భార్యా భర్తలిరువురు ఉదయం ఘర్షణపడ్డారు. భార్యను పుట్టింటికి పంపి సాయంత్రం రాజ్‌కుమార్ ఇంటిలో ఉరివేసుకుని మృతి చెందాడు. ఇతనికి ఇద్దరు చిన్నపిల్లలు ఉన్నారు.

ఆర్టీసీలో యూనియన్‌ల పట్ల విద్వేషాలు తగవు



సమావేశంలో మాట్లాడుతున్న సుబ్బరాయుడు

కడప (మారుతీనగర్), మార్చి 4 : ఆర్టీసీ మనుగడలో కీలకపాత్ర వహిస్తున్న ఉద్యోగుల (కండక్టర్లు, డ్రైవర్లు, మెకానిక్స్)ను యూనియన్ల పేరుతో సంబంధిత కడప రీజియన్ పరిధిలోని డిపో మేనేజర్లు, సీఐలు, గ్యారేజీ సూపర్‌వైజర్లు వ్యవహరిస్తున్న తీరు సరికాదని ఆర్టీసీ కడప డిపో గౌరవాధ్యక్షుడు చిట్టిబోయిన సుబ్బరాయుడు పేర్కొన్నారు. సోమవారం స్థానిక బస్టాండు సమీపంలోని కార్మికపరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆర్టీసీ అభివృద్ధికి అన్ని యూనియన్‌ల నాయకులు, సభ్యులు పగలనకా, రాత్రనకా శ్రమిస్తున్న సంగతి తెలిసిందే అన్నారు. అలాంటి వారి పట్ల యూనియన్‌ల పేరుతో విద్వేషాలు కలిగేలా పాల్పడటం తగదన్నారు. గత నెల 27న కడప డిపోలో కొందరు సూపర్‌వైజర్లు మిగతా యూనియన్ నాయకులతో కలిసి ఒక యూనియన్ వారిని అవమానకరంగా వాఖ్యలు చేయడం సరైన పద్ధతి కాదన్నారు. ఇప్పటికైనా అధికారులు తీరు మార్చుకుని యూనియన్‌ల మధ్య చిచ్చుపెట్టి పైశాచిక ఆనందం పొందే పద్ధతులకు స్వస్తి పలకాలన్నారు. వచ్చే మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా అత్యధిక ఆదాయాన్ని పొందేలా ఉద్యోగులతో సఖ్యతగా వ్యవహరించి లక్ష్యాన్ని అందుకోవాలని కోరారు. సమావేశంలో యూనియన్ నాయకులు వాసుదేవరావు, ప్రసాద్, నాయుడు తదితరులు పాల్గొన్నారు.

కుంట ఆక్రమణను అడ్డుకున్న సావిశెట్టిపల్లె గ్రామస్తులు



కుంటను చదునుచేస్తున్న ట్రాక్టర్‌లను అడ్డుకున్న గ్రామస్తులు

కాశినాయన మార్చి4: మండలంలోని సావిశెట్టిపల్లె గ్రామసమీపంలోని మంగళపేరమ్మ కుంటను అధికార పార్టీకి చెందిన ఇద్దరు నాయకులు ఆక్రమణకు పాల్పడగా సోమవారం గ్రామస్తులు అడ్డుకున్నారు. స్థానికుల వివరాల మేరకు.. పోరుమామిళ్ల పట్టణంలో ఉంటున్న వైసీపీకి చెందిన ఓమాజీ ఎంపీటీసీ సభ్యుడు, పట్టణ సమీపంలోని పంచాయతీకి సర్పంచ్‌గా ఉంటున్న వ్యక్తి ఇరువురు గత మూడు రోజులుగా మిషనరీలతో కుంటను చదును చేస్తున్నారు. వీరిద్దరూ కుంటకు సమీపంలోని కొంత పొలం కొనుగోలు చేశారు. ఆ పొలమే చదును చేసుకుంటున్నట్లు మొదట భావించామని.. తీరా చూస్తే ఏకంగా సగంకుంటను ఆక్రమించినట్లు గుర్తించి స్థానిక సర్పంచ్ నగిలి ప్రసాద్, మాజీ సర్పంచ్ రఘునాదరెడ్డితో పాటు గ్రాస్తులు మద్దిరెడ్డి, వినోద్‌కుమార్‌రెడ్డి,సాయినాద్‌రెడ్డి తదితరులు కుంటను చదునుచేస్తున్న యంత్రాలను అడ్డుకొని వెనక్కి పంపామని తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఈకుంట అభివృద్ధి కోసం ఇప్పటి వరకు దాదాపు రూ.40 లక్షలు ప్రభుత్వ సొమ్మును ఖర్చుచేశారన్నారు తూము అలుగు నిర్మాణంతో పాటు సువిశాలంగా కట్టను నిర్మించారు. ఈకుంటకు నీరు చేరితో భూగర్భజలాల పెరుగుదలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. అలాంటి కుంటను గుట్టుచప్పుడు కాకుండా రాత్రికి రాత్రి చదునుచేసి వ్యవసాయభూమిగా మార్చాలని చూడటం దారుణమన్నారు. ఈవిషయం స్థానిక వీఆర్వోకు తెలిసినా చూసిచూడనట్లు వ్యవహరిస్తున్నాడని గ్రామస్తులు ఆరోపించారు. రెవెన్యూ అధికారులు స్పందించి పేరమ్మకుంటను ఆక్రమణకు గురికాకుండా కాపాడాలని గ్రామస్తులు కోరారు. ఈవిషయంపై తహసీల్దారు కృష్ణను వివరణ కోరగా విషయం తన దృష్టికి వచ్చిందని.. మంగళవారం ఆర్ఐతో విచారణ చేయించి ఆక్రమణ జరిగినట్లు తేలితే బాధ్యులపై తగు చర్యలు తీసుకుంటామన్నారు.

కౌన్సిలర్‌గా.. ఉపాధ్యాయుడిగా...?

- నిబంధలకు విరుద్ధంగా కొనసాగుతున్న వైనం
- పట్టించుకోని అధికారులు
- చర్యలు తీసుకోవాలంటూ ఎమ్మెల్సీ డిమాండ్



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ రామగోపాల్‌రెడ్డి

పులివెందుల టౌన్, మార్చి 4: పులివెందుల మున్సిపాలిటీలో 23వ వార్డు కౌన్సిలర్ కొంగనపల్లె కొండలరావు ఉపాధ్యాయుడా లేక కౌన్సిలరో అర్థం కావడం లేదని ఎమ్మెల్సీ రామగోపాల్‌రెడ్డి అన్నారు. సోమవారం పులివెందులలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గతంలో కొండలరావు టీచర్ ట్రైనింగ్ పూర్తి చేసి 1998లో ఉపాధ్యాయ ఉద్యోగం కోసం డీఎస్సీ రాయగా అప్పట్లో ఉద్యోగం రాలేదన్నారు. గత ఏడాది ప్రభుత్వం 1998 అర్హులకు ఉద్యోగాలను ఇచ్చే క్రమంలో కొండలరావు ఉపాధ్యాయ పోస్టుకు అర్హత సాధించి ఉద్యోగం పొందాడన్నారు. ప్రస్తుతం లింగాల మండలం లోపట్నూతల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో 1009462822 ఐడీ నెంబర్ కలిగి ఉండి ఉపాధ్యాయుడిగా నిచేస్తున్నాడన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రజాప్రతినిధి ప్రభుత్వం ఉద్యోగం చేయరాదని, ప్రభుత్వ ఉద్యోగిగా ఉంటూ.. ప్రజాప్రతినిధిగా కొనసాగడానికి రాజ్యాంగం ఒప్పుకోదని, కానీ అధికార అండదండలతో కొండలరావు ఒకే సమయంలో రెండు విధులను నిర్వర్తిస్తున్నాడన్నారు. ఈ విషయం జిల్లా విద్యాశాఖాధికారి రాఘవరెడ్డికి తెలిసిన కొండలరావుకు అపాయింట్‌మెంట్ లెటర్ ఇచ్చి విధులను నిర్వర్తించడంలో నిర్లక్ష్యం వహించారన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారులు, స్థానిక విద్యాశాఖ అధికారులు కొండలరావుకు మద్దతుగా నిలబడడం దురదృష్టకరమన్నారు. ఈ అధికారులపై క్రిమినల్ చర్యలు తీసుకోవడంతో పాటు డిక్లరేషన్ ఇచ్చి ప్రజాప్రతినిధిగా రాజీనామా చేయకుండా టీచర్‌గా కొనసాగుతున్న కొండలరావుపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో మల్లేల మాజీ సర్పంచు నాగిరెడ్డి, రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

స్పందన ఫిర్యాదులపై సత్వరం స్పందించండి : ఎస్పీ

రాయచోటిటౌన్, మార్చి 4: స్పందన కార్యక్రమంలో వచ్చే ఫిర్యాదులపై సకాలంలో స్పందంచి బాధితులకు చట్ట ప్రకారం పరిష్కారం చూపాలని అదనపు ఎస్పీ డాక్టర్ వీబీ రాజ్‌కమల్ పోలీసు అధికారులను ఆదేశించారు. సోమవారం అన్నమయ్య జిల్లా ఎస్పీ క్రిష్ణారావు ఆదేశాల మేరకు జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో స్పందన (గ్రీవెన్స్ డే) కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈసందర్భంగా అదనపు ఎస్పీ జిల్లాల నలుమూలల నుంచి వచ్చిన 56 మంది ఫిర్యాదుదారులతో ముఖాముఖీ మాట్లాడి వారి నుంచి ఫిర్యాదులను స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్పందన కార్యక్రమం ద్వారా వచ్చిన ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించి ఫిర్యాదు దారులకు సత్వర న్యాయం చేకూర్చాలన్నారు.

ముఖ్యమంత్రి పర్యటన ప్రాంతాల పరిశీలన



అధికారులకు సూచనలిస్తున్న కలెక్టర్ విజయరామరాజు

పులివెందుల టౌన్, మార్చి 4: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రెండు రోజుల పర్యటన సందర్భంగా ఆయా ప్రాంతాలను సోమవారం కలెక్టర్ విజయరామరాజు, ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్‌లు పరిశీలించారు. మెడికల్ కళాశాల, బనానా ప్రాసెసింగ్ యూనిట్, మినీ సెక్రటేరియట్, వైఎస్సార్ జంక్షన్, బోలేవార్డు, షాపింగ్ కాంప్లెక్స్, గాంధీ జంక్షన్, ఉలిమెల్ల లేక్, ఆదిత్య బిర్లా యూనిట్ ప్రాంతాలలో ముఖ్యమంత్రి పర్యటించనున్నారు.

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి పర్యటనను విజవయంతం చేసేందుకు ప్రతి అధికారి బాధ్యతగా పనిచేయాలని సూచించారు. పలు అంశాలపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు. కార్యక్రమంలో పాడా ఓఎస్డీ అనిల్‌కుమార్‌రెడ్డి, ఆర్డీఓ వెంకటేశ్వర్లు, డీఎస్పీ వినోద్‌కుమార్, తహసీల్దార్ వెంకట రమేష్‌బాబు, సీఐలు శంకర్‌రెడ్డి, బాల మద్దిలేటిలతో పాటు అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

మామిడి మొక్కలు, ఎర్రచందనం చెట్లు దగ్ధం

- రూ.8లక్షలు నష్టం ● ఆదుకోవాలని బాధితుడి విన్నపం



మొక్కలు కాలిపోయాయని చూపుతున్న తిరుమల్‌రెడ్డి

చక్రాయపేట, మార్చి 4: మండలంలోని కె.ఎర్రగుడి గ్రామం ముద్దప్పగారిపల్లెలో గుర్తు తెలియని వ్యక్తులు నిప్పంటించడంతో ఎనిమిది ఎకరాలలో మామిడిమొక్కలు, ఎర్రచందనం చెట్లు దగ్ధమైపోయాయి. ఈ ప్రమాదంలో రూ.8లక్షలు నష్టం సంభవించినట్లు బాధితుడు తెలి పా రు. అతని వివరాల మేరకు.. ముద్దప్పగారిపల్లెకు చెందిన మంచూరి తిరుమల్‌రెడ్డి అనే రైతు రెండు సంవత్సరాల క్రితం 400 మామిడిమొక్కలు, 400 ఎర్రచందనం మొక్కలు నాటాడు. ఆదివారం గుర్తుతెలియని వ్యక్తులు నిప్పంటించడంతో అది కంచెకు పాకి చుట్టూ కల్లంతా కాలిపోవడంతో పాటు తోటలోని గడ్డికి అంటుకుని మంటలు వ్యాపించి మామిడిమొక్కలు, ఎర్రచందనం చెట్లు పూర్తిగా దగ్ధమైపోయాయి. తిరుమల్‌రెడ్డి హైదరాబాద్‌లో ఉండడంతో విషయం తెలుసుకొని గ్రామానికి వచ్చి చూడగా.. తోట పూర్తిగా కాలిపోయిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దాదాపు రూ.8లక్షలు నష్టం ఉంటుందని చెబుతున్నారు. అధికారులు స్పందించి తోటను పరిశీలించి నష్టపరిహారం అందేలా చూడాలని కోరారు.

అర్జీదారులకు నాణ్యమైన పరిష్కారం అందించాలి



అర్జీదారుల నుంచి వినతులు స్వీకరిస్తున్న జేసీ

రాయచోటి(కలెక్టరేట్), మార్చి 4: జగనన్నకు చెబుదాం-స్పందన కార్యక్రమంలో సమస్యలతో వచ్చిన అర్జీదారులకు నాణ్యమైన పరిష్కారం అందించాలని జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని స్పందన హాలులో ప్రజా ఫిర్యాదుల స్వీకరణ జగనన్నకు చెబుదాం కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో జేసీ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్, డీఆర్వో సత్య నారాయణ ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు. ఈసందర్భంగా జేసీ మాట్లాడుతూ ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేయాలన్నారు. నిర్ణీత గడువులోపు అర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జీలను పరిష్కరించాలని ఆదేశించారు. పెండింగ్ దరఖాస్తులు, బియాండ్ ఎస్ఎల్ఏ, రీఓపె నింగ్ లేకుండా సంతృప్తిస్థాయి పెరిగేలా అర్జీలను పరిష్కరించాలన్నారు. అనంతరం అర్జీదారుల నుంచి వారు అర్జీలను స్వీకరించారు.

మూడో రోజు ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు



పరీక్షా కేంద్రంలో తనిఖీ చేస్తున్న కలెక్టర్ అభిషిక్త్‌కిశోర్

రాయచోటిటౌన్, మార్చి 4: ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల్లో భాగంగా సోమవారం మూడో రోజు జిల్లా వ్యాప్తంగా ఇంటర్ పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. జిల్లా పరిధిలోని 54 పరీక్షా కేంద్రాల్లో 16,443 మంది విద్యార్థులకు 15,529 మంది పరీక్షకు హాజరుకాగా 914 మంది గైర్హాజరయ్యారు. అన్నమయ్య జిల్లా కలెక్టర్ అభిషిక్త్‌కిశోర్ రాయచోటి పట్టణంలోని పద్మావతి జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణను తనిఖీ చేశారు. పరీక్షల నిర్వహణ గురించి జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి కృష్ణయ్యతో పాటు పరీక్షల ఇన్విజిలేటర్‌లను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పరీక్షల నిర్వహణ సిబ్బందికి తగు సూచనలు చేశారు.

7న ప్రత్యేక విద్యుత్ అదాలత్

లక్కిరెడ్డిపల్లె, మార్చి 4: లక్కిరెడ్డిపల్లె సబ్‌డివిజన్ కార్యాలయంలో ఈ నెల 7న విద్యుత్ వినియోగదారులకు ప్రత్యేక అదాలత్ నిర్వహిస్తున్నట్లు ఏపీఎస్పీడీసీఎల్ ఈఈ చంద్రశేఖర్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ వినియోగదారులు తమ సమస్యలను తెలుపుకోవచ్చునని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ చైర్మన్ రిటైర్డ్ జడి శ్రీనివాసాంజనేయమూర్తి, ఆర్థిక సభ్యుడు రామ్మోహన్ రావు, సాంకేతిక సభ్యుడు అంజనీకుమార్ పాల్గొంటారన్నారు. రాయచోటి, లక్కిరెడ్డిపల్లె సబ్ డివిజన్ పరిధిలోని వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

రైల్వేకోడూరు తహసీల్దార్‌గా శివరాముడు



రైల్వేకోడూరు, మార్చి 4: కర్నూలు నుంచి బదిలీ అయిన శివరాముడు సోమవారం రైల్వేకోడూరు తహసీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పని చేస్తున్న బి. రామమోహన్ తిరుపతికి బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో శివరాముడు బాధ్యతలు తీసుకున్నారు.

జాతర ఏర్పాట్ల పరిశీలన

లక్కిరెడ్డిపల్లె, మార్చి 4: గంగమ్మ జాతరకు సంబంధించిన ఏర్పాట్లను ఎస్ఐ విష్ణువర్ధన్ సోమవారం పరిశీలించారు. వాహనాలు నిలిపేందుకు కేటాయించిన స్థలం చదును చేసే పనులను ఆయన పరిశీలించారు. జాతరకు ఆరు రోజులు మాత్రమే సమయం ఉండడంతో పనులు వేగవంతం చేశారు రెండు రోజుల్లో అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తామని ఎస్ఐ తెలిపారు ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ రామ్‌ప్రసాదు సిబ్బంది పాల్గొన్నారు

దివ్యాంగుడికి ఆర్థిక సాయం



దివ్యాంగుడికి చెక్కు అందిస్తున్న ముక్కా సాయి వికాస్‌రెడ్డి

ఓబులవారిపల్లె, మార్చి4 : మండలంలోని గాదెల గ్రామానికి చెందిన గంగగారి సుబ్బరాయుడుకు కృత్రిమ కాలు ఏర్పాటుకు టీడీపీ యువ నాయకుడు ముక్కా సాయి వికాస్‌రెడ్డి సోమవారం 20వేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో జనార్దన్, నారపరెడ్డి రాజారెడ్డి, బత్తిన వేణుగోపాల్‌రెడ్డి, ముక్కావారిపల్లె సర్పంచ్ అరవ శ్రీధర్, సుబ్రమణ్యం, శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి టీటీడీ ధార్మిక కార్యక్రమాలు

ఓబులవారిపల్లె, మార్చి4 : తిరుమల తిరుపతి దేవస్థానం, హిందూ ధర్మప్రచార పరిషత్ ఆధ్వర్యంలో మండలంలోని కటికంవారిపల్లె శ్రీకృష్ణమందిరంలో మంగళవారం నుంచి ఐదు రోజుల పాటు సాయంత్రం 6.30గంటల నుంచి ధార్మిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఉమ్మడి కడప జిల్లా ప్రోగ్రాం అసిస్టెంట్ టి. గోపిబాబు ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీకృష్ణ మందిరం నిర్వాహకురాలు లీలావతమ్మ ఆధ్వర్యంలో జరిగే ఈ కార్యక్రమాల్లో హిందూ ధర్మ ప్రచార పరిషత్ ధర్మాచార్యులు గంగనపల్లి వెంకటరమణ మంగళవారం రామాయణం, బుధవారం మహాభారతం, గురువారం భగవద్గీతలపై ఉపన్యసిస్తారన్నారు. శుక్రవారం కుంకుమార్చన, శనివారం ధార్మిక ఉపన్యాసం, ప్రతి రోజూ భజనలు ఉంటాయన్నారు. భక్తులు విరివిగా విచ్చేసి కార్యక్రమాలను జయప్రదం చేయాలని ఆయన కోరారు.

పరామర్శ



నందకిశోర్‌నాయుడు తల్లి రాణిని పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే రమేశ్‌రెడ్డి

రామాపురం, మార్చి4: మండలంలోని రాచపల్లె పంచాయతీ బీదవాండ్లపల్లెకు చెందిన టీడీపీ నాయకుడు నందకిశోర్‌నాయుడు తల్లి రాణి అనారోగ్యంతో బాధపడుతుండడంతో మాజీ ఎమ్మెల్యే రమేశ్‌కుమార్‌రెడ్డి సోమవారం ఆమెను పరామర్శించారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో లక్కిరెడ్డిపల్లె మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి, రాజంపేట పార్లమెంట్ ఉపాధ్యక్షుడు గడికోట భాస్కర్‌రెడ్డి, మదన్ మోహన్, భాస్కర్‌నాయుడు, తిరుపతి, సుధాకర్, యువరాజు తదితరులు పాల్గొన్నారు.

శివాలయాల్లో పూజలు



ప్రత్యేక అలంకరణలో చంద్రమౌళీశ్వరస్వామి

సుండుపల్లె, మార్చి 4: మాఘ మాసం సోమవారం సందర్భంగా సుండుపల్లె విరూపాక్షస్వామి, సిద్దేశ్వరస్వామి, బైరాగిట్టు బైరవేశ్వర స్వామి, రాయవరం మిట్టమీదపల్లె శివాలయం, పింఛా కురవపల్లె మల్లికార్జునస్వామి, దిన్నెమీద బలిజపల్లె శివాలయం, తదితర ఆలయాలతోపాటు అమ్మవారి ఆలయంలో అభిషేకాలు చేశారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు

30 కుటుంబాలు టీడీపీలో చేరిక



టీడీపీలో చేరిన సరస్వతిపల్లె నాయకులు

రామాపురం, మార్చి4: మండలంలోని సరస్వతిపల్లె హరిజనవాడకు చెందిన 30 కుటుంబాలు సోమవారం తెలుగుదేశం పార్టీలో చేరినట్లు టీడీపీ రాజంపేట పార్లమెంట్ నియోజకవర్గం ఉపాధ్యక్షుడు భాస్కర్‌రెడ్డి తెలిపారు. ఆ గ్రామ నాయకుడు గడికోట భాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో రాయచోటిలో టీడీపీ అసెంబ్లీ అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి సమక్షంలో వైసీపీ నుంచి టీడీపీ లో చేరారు. ఈ సందర్భంగా భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ 45 రోజుల్లో టీడీపీ ప్రభుత్వం అధికారం లోకి వస్తుందని చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అవుతారన్నారు. రాయచోటి నియోజకవర్గంలో ఎమ్మెల్యే అభ్యర్థి రాంప్రసాద్‌రెడ్డి ఎమ్మెల్యేగా గెలుస్తారన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు గడికోట అనంతరెడ్డి, డేగల శివయ్య, చెన్నూరు అన్నయ్య, వెంకటసుబ్బయ్య, బసిరెడ్డి, రాజారెడ్డి, పెంచలయ్య, సోమనాథం, చెమినేని ప్రభాకర్, డేగల వెంకట్రమణ తదితరులు పాల్గొన్నారు.

రాచపల్లె, గంగనేరు గ్రామస్తులతో భేటీ

రామాపురం మండలం రాచపల్లె వడ్డెపల్లి 58వ వార్డు మెంబర్ నారాయణమ్మ ఆమె కుమారుడు వేణుగోపాల్, గ్రామ ప్రజలు శ్రీనివాసులు, బాలాజీ, జయరాం, భాస్కర్, నవీన్, రవి, సురేశ్, శివనాగేంద్ర, రెడ్డిశేఖర్ తదితరులు సోమవారం రాయచోటిలోని ఎస్ఎన్ కాలనీలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డిని కలిసి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ టీడీపీ అధికారంలోకి వస్తే పేద, బడుగు వర్గాలకు అన్ని విధాలా న్యాయం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వేణుగోపాల్, జయరాం, శ్రీనివాసులు, బాలాజీ, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

'మైనార్టీ మహిళ'తో ఆత్మీయ సమావేశం

రాయచోటిటౌన్: తెలుగుదేశం పార్టీ అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి గెలుపే లక్ష్యంగా కృషి చేస్తున్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని వర్గాలను స్వయంగా కలుస్తూ మద్దతును అభ్యర్థిస్తున్నారు. ఇందులో భాగంగా సోమవారం టీడీపీ సీనియర్ నేత గీతా బీడీ యజమాని నసీబ్‌జాన్‌ను కొత్తపల్లిలోని ఆమె ఇంట్లో మర్యాదపూర్వకంగా కలిసి తనకు మద్దతు ఇవ్వాలని అభ్యర్థించారు. అనంతరం 6వ వార్డులో రాజకీయ పరిస్థితులపై ముచ్చటించారు. ఆమె కుటుంబ సభ్యులు మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో తమ మద్దతు ఉంటుందని, టీడీపీ విజయానికి తమ శాయశక్తులా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంహెచ్‌పీఎస్ సగీర్, ఇమ్రాన్, జాఫర్, ఆసిఫ్, జనసేన నవీన్, కొండా భాస్కర్‌రెడ్డి, వెంకట్రామిరెడ్డి, పలువురు ముస్లిం మైనార్టీలు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించకపోతే మైనింగ్‌ను అడ్డుకుంటాం

- ఆర్.ఆర్-5 గ్రామస్తుల హెచ్చరిక



సీపీవో సుదర్శన్‌రెడ్డితో మాట్లాడుతున్న గ్రామస్తులు

ఓబులవారిపల్లె, మార్చి 4: తమ సమస్యలను సత్వరమే పరిష్కరించకపోతే మైనింగ్ ప్రక్రియను అడ్డుకుంటామని డేంజర్ జోన్‌లోని కాపుపల్లి, హరిజనవాడ, అరుంధతివాడ ప్రజ హెచ్చరించారు. పునరావాస గ్రామాల్లోని నిర్వాసితులకు పరిహారం, ఉపాధి కల్పన విషయంలో రోజురోజుకు అలస్యం జరుగుతోందని తమకు సత్వరమే న్యాయం చేయాలని మైనింగ్‌కు వెళ్లే వాహనాలను నిలిపివేసి గ్రామానికి సంబంధించిన పశువులను అడ్డుపెట్టి నిరసన వ్యక్తం చేశారు. ప్యాకేజీ, ఇళ్ల , భూములకు పరిహారం, సీఎం ఎస్.ఆర్.నివేదిక ప్రకారం అర్హులైన యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. సర్వే నెంబరు 8లో ఉన్న పశువుల మేత బీడు, శ్మశాన వాటిక, కాటమ దేవుని గుడికి ప్రత్యామ్నాయ భూమిని చూపి, పరిహారం చెల్లించాలన్నారు. ఆర్.ఆర్-5 లేఅవుట్లకు పట్టాలు ఇవ్వాలని అలాగే మూడు గ్రామాల ప్రజలకు షాపింగ్ కాంప్లెక్స్‌లు ఏర్పాటు చేయాలని, నిబంధనల ప్రకారం అర్హత ఉండి ప్యాకేజీ రాని వారికి న్యాయమైన పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ సమస్య లను సత్వరమే పరిష్కరించి గ్రామస్తులకు న్యాయం చేస్తానని సీపీవో సుదర్శన్‌రెడ్డి తెలప డంతో నిరసన విరమించారు. సమస్యలు పరి ష్కరించకపోతే భారీ ఎత్తున జనసమీకరణ చేసి పూర్తిస్థాయి మైనింగ్ అడ్డుకుంటామని నినాదా లు చేశారు. ఈ కార్యక్రమంలో పులపత్తూరు రామసుబ్బారెడ్డి, పులపత్తూరు సుదర్శన్‌రెడ్డి, దేవేంద్రారెడ్డి, సురేంద్రారెడ్డి, జై భరత్‌రెడ్డి, రమణారెడ్డి, సాయి ప్రశాంత్‌రెడ్డి, కోటి, హరి కృష్ణ, అలాగే మూడు గ్రామాల ప్రజలు పాల్గొని నిరసన వ్యక్తం చేశారు.

దివ్యాంగుల మహాగర్జనను విజయవంతం చేయండి



సన్మానం అందుకుంటున్న వికలాంగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు

రాయచోటిటౌన్, మార్చి4: ఈ నెల 9వ తేదీన గుంటూరులోని అచార్య నాగార్జున యూనివర్సిటీ ఎదురుగా ఉన్న మైదానంలో జరిగే దివ్యాంగుల మహాగర్జన సదస్సును విజయవంతం చేయాలని ఎంఆర్‌పీఎస్ అన్నమయ్య జిల్లా అ.ధ్యక్షుడు రవీంద్ర మాదిగ పిలుపునిచ్చారు. సోమవారం పట్టణంలోని మాసాపేట మార్కెట్ యార్డులో నిర్వహించిన సమావేశంలో ఆయనతోపాటు దివ్యాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు సీహెచ్ చిన్నసుబ్బయ్య, ఎంఆర్‌పీఎస్ రాష్ట్ర కార్యదర్శి దుమ్ము వెంకటేశ్వర్లు మాదిగ మాట్లాడుతూ మార్చి 9న నిర్వహించే ఈ సదస్సుకు జిల్లాలోని వీహెచ్‌పీఎస్, ఎంఆర్‌పీఎస్, ఎంఎస్‌పీ అనుబంధ సంఘాల నాయకులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. వీహెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు బాలాజీ, ఎంఎస్‌పీ పీలేరు నియోజకవర్గ ఇన్‌చార్జి గండికోట వెంకటేశ్, ఎంఆర్‌పీఎస్ మదనపల్లె నియోజకవర్గ ఇన్‌చార్జి సొట్ట రెడ్డిశేఖర్, కేవీపల్లి ఎంఆర్‌పీఎస్ యువ నాయకుడు రాజేశ్,ఎంఎస్‌పీ జిల్లా నాయకులు కొండప్ప, ఎంఆర్‌పీఎస్ మండల అధ్యక్షుడు గంగాధర్, ఎంఎస్‌పీ తంబళ్లపల్లి మండల కన్వీనర్ చౌడప్ప, ఎంఎస్‌పీ రామసముద్రం మండల అధ్యక్షులు సుధాకర్, వీహెచ్‌పీఎస్ రామసముద్రం మండల అధ్యక్షుడు విశ్వనాథ్, పీలేరు వీహెచ్‌పీఎస్ నాయకులు భాస్కర్, వీహెచ్‌పీఎస్ నాయకులు సోము, హరి, బావజన్, లక్ష్మీనారాయణ, శ్రీనివాసులు, షేక్. మస్తాన్, రెడ్డి, ఎంఆర్‌పీఎస్, ఎంఎస్‌పీ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పల్స్‌పోలియో కార్యక్రమం తనిఖీ



ఇంటికి వెళ్లి పోలియో చుక్కలు వేస్తున్న సిబ్బంది

రాయచోటిటౌన్, మార్చి4: రెండవ రోజు జరిగిన పోలియో చుక్కల కార్యక్రమాన్ని జాతీయ అంధత్వ నివారణ కార్యక్రమం రాష్ట్ర జాయింట్ డైరెక్టర్, పల్స్‌పోలియో స్టేట్ నోడల్ ఆఫీసర్ డాక్టర్ సునీల్‌కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన రాయచోటి క్లస్టర్ పరిధిలోని బూడిదగుంట రాచపల్లె, ఓదివీడు, కుమ్మరపల్లెల్లో పల్స్‌పోలియో కార్యక్రమాన్ని తనిఖీ చేశారు. ఇంటింటి సర్వే సక్రమంగా చేస, మార్కింగ్ వేస్తున్నారా లేదా అని పరిశీలించారు. రాయచోటి అర్బన్, రూరల్ పరిధిలోని గుడారాలు వద్ద, ఇటుక బట్టీల వద్ద నివాసం ఉండే కుటుంబాల్లోని పిల్లలకు పోలియో చుక్కలు వేశారా లేదా అని తనిఖీ చేశారు. రోటరీక్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కేంద్రం వద్ద టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కుప్పం నియోజకవర్గ పరిశీలకుడు గాజుల ఖాదర్‌బాషా చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. రాయచోటి పట్టణంతో పాటు మండల పరిధిలో వైద్య ఆరోగ్య సిబ్బంది ఇంటింటికి వెళ్లి పోలియో చుక్కలు వేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ భానుప్రకాశ్, హెల్త్ ఎడ్యుకేటర్ బలరామరాజు, వైద్య ఆరోగ్య సిబ్బంది ఆశావర్కర్లు, గ్రామ సచివాలయాలు, ఏఎన్‌యంలు, అంగన్వాడీ వర్కర్లు పాల్గొన్నారు.

నందలూరు: పల్స్‌పోలియో సిబ్బంది సోమవారం ఇంటింటికి తిరిగి 128 మంది పిల్లలకు పోలియో చుక్కలు వేశారని మండల ప్రభుత్వ వైద్యాధికారి శరత్ కమల్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో భాగస్వామ్యులైన అధికారులు, అనధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

బీఐఎస్ హాల్ మార్క్ ఉండే వస్తువులను మాత్రమే వాడండి



శిక్షణకు హాజరైన సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు(ఇన్‌సర్ట్) మాట్లాడుతున్న డీపీవో

రాయచోటిటౌన్, మార్చి4: బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ హాల్ మార్క్ ఉండే వస్తువులను మాత్రమే కొనుగోలు చేయాలని జిల్లా పంచాయతీ అధికారి ధనలక్ష్మి సూచించారు. సోమవారం రాయచోటి మండల పరిషత్ కార్యాలయంలో బీ. కొత్తకోట, గాలివీడు, చిన్నమండెం, చిట్వేల్, కలికిరి, కలకడ, కేవీపల్లె, గుర్రంకొండ మండలాల సర్పంచులు, కార్యదర్శులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బీఐఎస్‌పై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలన్నారు. గ్రామ పంచాయతీలు కొనుగోలు చేసే సిమెంటు, స్టీలు, వ్యవసాయ పనిముట్లు, స్టేషనరీ, ఎలక్ట్రికల్ కేబుల్స్, పీవీసీ పైప్స్, మాస్కులు, గ్యాస్‌స్టవ్, ప్రెజర్ కుక్కర్ తదితర వస్తువులకు తప్పనిసరిగా బీఐఎస్‌స్టాండర్డ్స్ ఉండాలని సూచించారు. వస్తువుల కొనుగోలు, వ్యాలిడిటీ తదితర ముఖ్యమైన అంశాలను బీఐఎస్ కేర్ మొబైల్ యాప్ ద్వారా అవగాహన పెంపొందించుకోవాలన్నారు. ఏపీఎస్ఐఆర్డీ రీసోర్స్ పర్సన్స్ రాజంపేట, మదనపల్లె డివిజన్ పంచాయతీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

విజ్ఞాన శాస్త్ర ప్రయోగాల ప్రదర్శన

రామాపురం, మార్చి 4 : మండల కేంద్రంలోని వెంకటేశ్వర హైస్కూల్‌లో సోమవారం విజ్ఞాన శాస్త్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని విజ్ఞాన శాస్త్ర ప్రయోగాల ప్రదర్శనను నిర్వహించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ ఈ ప్రదర్శన ద్వారా పిల్లలు చాలా ఉత్సాహంగా ఈ పర్రయోగాలు చేస్తున్నారని ఆయన అన్నారు. ఈ విజ్ఞాన శాస్త్ర ప్రయోగాల్లో తమ ప్రతిభను కనపర్చిన విద్యార్థినీ, విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఇలాంటివి ఇంకా ఎన్నో కార్యక్రమాలు చేపటాలని విద్యార్థులను ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు న్యామతుల్లా, సుబ్బారెడ్డి, రెడ్డిరాజశేఖర్, వెంకటేశ్వర్లు, శేఏఖర్‌రెడ్డి, శ్రీలక్ష్మి, శైలజ, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ కార్మికుడి మృతి

లక్కిరెడ్డిపల్లె మార్చి 4: ముగ్గురాయి క్వారీలో పని చేస్తుండగా కాలు జారి పడిపోవడంతో ఓ కార్మికుడు మృతి చెందాడని ఎస్ఐ విష్ణువర్ధన్‌రెడ్డి తెలిపారు. ముద్దనూరు మండలం తిమ్మాపురం గ్రామానికి చెందిన శివారెడ్డి (29) శనివారం కోనంపేట సమీపంలోని ముగ్గురాయి క్వారీలో పని చేస్తుండగా కాలు జారి కిందపడ్డాడు. దీంతో తలకు తీవ్రగాయం కావడంతో వెంటనే అతనిని లక్కిరెడ్డిపల్లెలోని ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స చేయించారు. పరిస్థితి త్రీవంగా ఉండడంతో కడప రిమ్స్‌కు తరలించగా చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందినట్లు ఎస్ఐ వివరించారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించామన్నారు.

వైభవంగా వీరభద్రుడి పల్లకి ఉత్సవం

రాయచోటిటౌన్, మార్చి 4: పట్టణం లోని భద్రకాళీ సమేత వీరభద్రాల యంలో సోమవారం స్వామి, అమ్మ వార్ల పల్లకీ ఉత్సవాన్ని వైభవోపే తంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా స్వామి, అమ్మవార్ల ఉత్సవ విగ్రహాలను వివిధ రకాల పుష్పాలు, పట్టువస్త్రాలతో సర్వాంగ సుందరం గా అలంకరించి పూజలు నిర్వహిం చారు. అనంతరం పల్లకిపై ఆసీనుల ను చేసి ఆలయ మాడవీధుల్లో ఊరేగించారు. ఆలయ కమిటీ చైర్‌పర్సన్ పోలంరెడ్డి విజ య, ఆలయ ఈవో డీవీ రమణారెడ్డి, అర్చకులు శంకరయ్య, కృష్ణయ్య చంద్రశేఖర్‌స్వామి, నాగేశ్వరయ్యస్వామి, మల్లికార్జునస్వామి, రాజయోగీశ్ పాల్గొన్నారు

యానిమేటర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలి



నిరసన వ్యక్తం చేస్తున్న యానిమేటర్లు

రాయచోటి(కలెక్టరేట్), మార్చి4: కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వడంతోపాటు ఉద్యోగ భద్రత కల్పించాలంటూ దాదాపు 200 మంది యానిమేటర్లు సీఐటీయూ ఆధ్వర్యంలో సోమవారం అన్నమయ్య జిల్లా కలెక్టరేట్ ముందు ధర్నా చేశారు. గేటు నుంచి కలెక్టర్ కార్యాలయం వరకు అర్ధనగ్న ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ నేతలు రామాంజులు, రెడ్డెప్ప మాట్లాడుతూ యానిమేటర్ల కాలపరిమితి సర్క్యులర్ రద్దు చేసి, పది లక్షల గ్రూప్ ఇన్సూరెన్స్ ప్రకటించాలని కోరారు. బకాయిలు వెంటనే విడుదల చేసి ఆదుకోవాలన్నారు. అనంతరం జాయింట్ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో అన్ని మండలాల యానిమేటర్లు, యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్



పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ అభిషిక్త్ కిషోర్

పుల్లంపేట, మార్చి 4: పుల్లంపేటలోని మెయిన్ రోడ్డులో ఉన్న ఎస్‌బీవీడీ సభా హైస్కూల్‌లోని పోలింగ్ కేంద్రాన్ని సోమవారం జిల్లా కలెక్టర్ అభిషిక్త్‌కిషోర్ పరిశీలించారు. మండలంలో పోలింగ్ కేంద్రాలు, ఓటర్ల వివరాలపై ఆరా తీశారు. ప్రతి కేంద్రంలో ర్యాంపు, విద్యుత్, టాయిలెట్లు, బెంచీలు తదితర సౌకర్యాలు ఉండేట్లు చూడాలన్నారు. పోలింగ్ కేంద్ర మ్యాప్‌ను పరిశీలించారు. గత ఎన్నికల అనుభవనాలను దృష్టిలో ఉంచుకొని పొరపాట్లు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మోహన్‌రావు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ లీలారాణి, తహసీల్దారు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

'చీరల పంపిణీ సిగ్గు చేటు'



మాట్లాడుతున్న తాతంశెట్టి నాగేంద్ర

రైల్వేకోడూరు, మార్చి 4: వలంటీర్లతో ప్రజలకు చీరలు పంపిణీ చేయించడం వైసీపీకి సిగ్గు చేటు అని జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర తెలిపారు. సోమవారం జనసేన పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైసీపీ నేతలు వలంటీర్లతో ఇంటింటికి చీరలను పంపిణీ చేయించడంపై తీవ్రంగా మండిపడ్డారు. వైసీపీ దిగజారుడు రాజకీయాలకు ఇది నిదర్శనమన్నారు. వైసీపీ నేతలు, కార్యకర్తలు ప్రజల్ని ఓట్లు అడిగేందుకు వీలు లేక ఇలాంటి దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారన్నారు. ఐదేళ్లుగా చేయని శంకుస్థాపనలు, భూమి పూజలు ఇప్పుడు గుర్తుకు వచ్చాయా? అని ప్రశ్నించారు. వైసీపీ డ్రామాలు ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. ప్రజలు దీన్ని గమనించి వైసీపీకి తగిన బుద్ధి చెప్పాలన్నారు. వలంటీర్లతో చీరలు పంపిణీ చేయిస్తున్న వైసీపీపై ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేస్తామన్నారు. ఈ సమావేశంలో జనసేన రాయలసీమ జోన్ కో-కన్వీనర్ పగడాల వెంకటేష్, మైసూరివారిపల్లె సర్పంచ్ కారుమంచి సంయుక్త, నాయకులు పగడాల చంద్రశేఖర్, దాసరి వీరేంద్ర, ఎంపీటీసీ సభ్యులు వరికూటి నాగరాజు పాల్గొన్నారు.

పేదలకు దుప్పట్లు పంపిణీ



దుప్పట్లు పంపిణీ చేస్తున్న మానవత సభ్యులు

చిట్వేలి, మార్చి4 : చిట్వేలికి చెందిన చండ కల్పన హరిబాబు దంపతుల కుమారుడు భార్గవ్ 8వ పుట్టిన రోజు సందర్భంగా సోమవారం స్థానిక ఎంఈవో కార్యాలయం వద్ద మానవత చిట్వేలి శాఖ ఆధ్వర్యంలో పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మానవత అధ్యక్షుడు సాయిరాం, కార్యదర్శి ముని రావు, గౌరవ సభ్యులు తురక రంగారెడ్డి, హజరత్ రెడ్డి, రాము, రాజేష్, కాకి శ్రీను, కానిస్టేబుల్ రెడ్డయ్య తదితరులు పాల్గొన్నారు.

హౌసింగ్ లబ్ధిదారులకు రిజిస్ట్రేషన్ పత్రాలు అందజేత

పెనగలూరు, మార్చి4 : నవరత్నాలలో భాగంగా పక్కా గృహాలు నిర్మించుకున్న వారికి మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం సాయంత్రం ఇళ్ల రిజిస్ట్రేషన్ పత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే శ్రీనివాసులు, వైస్ ఎంపీపీ కొండూరు విజయ్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు యు.పి.సుబ్బరాయుడు, తహసీల్దారు సీహెచ్ ఇంద్రాణి, ఎంపీడీవో హరిప్రసాద్‌రెడ్డి, హౌసింగ్ కార్పొరేషన్ ఏఈ హరిప్రసాద్, డీటీ మురళి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు విజయకుమారి, విశాలాక్షి, వ్యవసాయ సలహా సంఘం మండల అధ్యక్షుడు లేబాక శ్రీనివాసులురెడ్డి, వీరనారాయణరెడ్డి పాల్గొన్నారు.

వడ్రంగుల సభను విజయవంతం చేయండి



తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేస్తున్న వడ్రంగుల సంఘం నేతలు

సుండుపల్లె, మార్చి4: సుండుపల్లె మండల కేంద్రంలోని సంత గేట్ వద్ద ఈ నెల 10వ తేదీన వడ్రంగుల జిల్లా స్థాయి మేలు కొలుపు సభ నిర్వహిస్తున్నట్లు వడ్రంగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెంకటేశ్వర్లుఆచారి సోమవారం తెలిపారు. మండల కేంద్రంలో వాల్‌పోస్టర్లను విడుదల చేశారు. అనంతరం తహసీల్దార్ జరీనా, ఎంపీడీవో అమర్‌నాథలకు వినతిపత్రాలను అందజేశారు. జిల్లా కార్పెంటర్ వృత్తిని నమ్ముకుని జీవనం సాగిస్తున్న వారు ఈ సమావేశానికి హాజరై విజయవంతం చేయాలని కోరారు. మనకు జరుగుతున్న అన్యాయాన్ని మనమే ప్రశ్నించకపోతే మరింత అణిచివేతకు గురి అవుతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘం నాయకులు పల్లం నాగేంద్ర, నరసింహా తదితరులు పాల్గొన్నారు.

ధ్వజస్తంభానికి పంచలోహ తొడుగు వితరణ



ధ్వజస్తంభం వద్ద పూజలు చేస్తున్న భక్తులు

సుండుపల్లె, మార్చి4: మండల కేంద్రానికి సమీపంలోని తిమ్మసముద్రం చంద్రమౌళీశ్వర స్వామి ఆలయ ధ్వజ స్తంభానికి పంచలోహల తొడుగును చెన్నంశెట్టిపల్లెకు చెందిన టీడీపీ నాయకుడు పసుపులేటి నాగేశ్ అందజేశారు. ఈ సందర్భంగా సోమవారం ఉదయం శివపార్వతులకు అభిషేకం, పూజలు నిర్వహించారు. అనంతరం రూ.2,25,000 తో తయారు చేయించిన పంచలోహాల తొడుగును ధ్వజ స్తంభానికి అమర్చారు. సబ్ రిజిస్ట్రార్ల సంఘం మాజీ అధ్యక్షుడు అజయ్‌కుమార్‌రెడ్డి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు చెన్నంశెట్టి రమణ, రామాంజులు, రెడ్డెయ్యరాజు, చంద్రశేఖర్‌రాజు, రామయ్య, సిద్దయ్య, టీడీపీ గ్రామ అధ్యక్షులు సుబ్బరామ్, జనసేన మండల మహిళా అధ్యక్షు రాలు రెడ్డిరాణి, రామాశ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఆక్రమిత భూమిని పరిశీలించిన తహసీల్దార్

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్



ఆక్రమిత భూమిని పరిశీలిస్తున్న తహసీల్దార్

సంబేపల్లె, మార్చి4: మండల పరిధిలోని ఎస్. సోమవరం గ్రామంలో సర్వే నెంబర్ 86లో ప్రభుత్వ భూమి ఆక్రమణపై ఆంధ్రజ్యోతిలో ప్రచురితమైన కథనానికి తహసీల్దార్ శ్రీనివాసులు స్పందించారు. సోమవారం ఆక్రమిత భూమిని పరిశీలించారు. ఇదే గ్రామంలో సర్వే నెంబర్ 207, 209లో తోపు పోరంబోకు భూమి ఆక్రమణకు గురైందని గ్రామ సర్పంచ్ గుది అనసూయమ్మ ఫిర్యాదు చేయడంతో ఆ భూమిని పరిశీలించారు. మండల సర్వేయర్ రామాంజులు, ఎంఆర్ఐ స్రవంతి, వీఆర్వో సౌజన్య, సర్వేయర్ రెడ్డిశేఖర్, వీఆర్ఏ రెడ్డెన్న పాల్గొన్నారు.

విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి

నందలూరు, మార్చి 4: విద్యార్థులు చదువుతో పాటు క్రీడా, సాంస్కృతిక, ఇతర రంగాల్లో రాణించాలని జ్ఞానదీప్తి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మమ్మ, అన్నమాచార్య అకాడమీ ఇంగ్లిషు మీడియం హైస్కూలు కరస్పాండెంటు సమ్మెట శివ ప్రసాద్ అన్నారు. సోమవారం స్థానిక పాఠశాలలో వేదిక్ మ్యాథ్స్, అబాకస్ జోనల్ లెవెల్ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఆయా పాఠశాలల యాజ మాన్యం, ఉపాధ్యాయ బృందం అభినందించారు. ఆదివారం కడపలో నిర్వహించిన ఈ పోటీల్లో దాదాపు 40 పాఠశాలల విద్యార్థులు పాల్గొనగా అబాకస్‌లో జ్ఞానదీప్తి మూడవ తరగతి విద్యార్థులు మహమ్మద్ అబ్దుల్లా, మోక్షిత, నాల్గవ తరగతి విద్యార్థిని మాన్వి పద్మశాలి, ఏడవ తరగతి విద్యార్థిజూట చరిత మొదటి బహుమతి, 8వ తరగతి సుమిత్ర రెండవ బహుమతి గెలుపొందారు. వేదిక్ మ్యాథ్స్‌లో అన్నమాచార్య అకాడమీకి చెందిన ఏడవ తరగతి విద్యార్థి ఎస్.జోయా మెహెక్ రెండవ బహుమతి, ఎం. యశ్వంత్‌కుమార్ అబాకస్‌లో మూడవ బహుమతి గెలుపొందారు. .

అబాకస్ పరీక్షలో రాష్ట్ర స్థాయికి విద్యార్థులు

వీరబల్లి, మార్చి4: మండలంలోని మట్లి గ్రామంలో ఉన్న 7 హిల్స్ పాఠశాలలో రెండవ తరగతి చదువుతున్న అబీక్షి, కార్తికేయలు అబాకస్‌లో ప్రతిభ చూపి రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు పాఠశాల కరస్పాండెంట్ నాగార్జున తెలిపారు. ఈ నెల 3న కడపలో జరిగినఈ పరీక్షల్లో వీరు ప్రతిభ చూపినట్లు తెలిపారు. వీరు రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేస్తూ విద్యార్థులను అభినందించారు.

రెడ్డి కోసం రెండోసారి పల్స్‌పోలియో

నందలూరు, మార్చి4 : ఎంపీపీ మేడా విజయభాస్కర్‌రెడ్డి కోసం సోమవారం నాగిరెడ్డిపల్లె మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలోని రోడ్లు భవనాల అతిథి గృహంలో రెండోసారి పల్స్‌పోలియో ప్రారంభించారు. ఆదివారం దేశవ్యాప్తంగా పల్స్‌పోలియో నిర్వహించిన విషయం తెలిసిందే. అయితే, ఇక్కడ సోమవారం మళ్లీ కార్యక్రమాన్ని ప్రారంభించి స్వామి భక్తిని చాటుకున్నారని స్థానికులు అంటున్నారు

ఎన్నికలకు తమిళనాడు పోలీసులు సహకరించాలి

చిత్తూరు, మార్చి 4: అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో అక్రమ రవాణా అడ్డుకునేందుకు తమిళనాడు పోలీసులు సహరించాలని ఎస్ఈబీ ఏఎస్పీ సుబ్బరాజు కోరారు. సోమవారం చిత్తూరులో తమిళనాడు రాష్ట్రం వేలూరు సెబ్ ఏఎస్పీ భాస్కర్, అధికారులతో అంతర్రాష్ట్ర సమన్వయ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. రానున్న ఎన్నికలను పురస్కరించుకుని సరిహద్దు ప్రాంతాల వద్ద ఏర్పాటు చేసే చెక్‌పోస్టులు, వేలూరు జిల్లాలో పెండింగ్‌లో ఉన్న నాన్ బెయిలబుల్ వారెంట్స్, అంతర్రాష్ట్ర నేరస్తుల గురించి, సారా రవాణాపై చర్చించారు. చిత్తూరు డీఎస్పీ రాజగోపాల్‌రెడ్డి, గుడియాత్తం డీఎస్పీ రవిచంద్రన్, కాట్పాడి డీఎస్పీ శ్రావణ్, వేలూరు ఎన్నికల సెల్ డీఎస్పీ ఇరుదిరాజ్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

15 టన్నుల రేషన్ బియ్యం పట్టివేత

బంగారుపాళ్యం, మార్చి 4: రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్న ఇద్దరిని, లారీని సోమవారం అధికారులు పట్టుకున్నారు. బంగారుపాళ్యం మండలం నలగాంపల్లె వద్ద తిరుపతి విజిలెన్స్ ఎన్ఫోర్స్‌మెంట్ ఎస్ఐ రామకృష్ణ నాయక్, సిబ్బంది, మండల ఆర్ఎస్ డీటీ ఇబ్రహీం వాహనాల తనిఖీ చేపట్టారు. నగరి నుంచి బెంగళూరు వెళ్తున్న లారీని (ఏపీ03 టీఎఫ్0549) తనిఖీ చేయగా, అందులో 316 బస్తాల (15,800 కేజీల) రేషన్ బియ్యం పట్టుబడింది. బియ్యం తరలిస్తున్న తిరువణ్ణామలైకి చెందిన శరవణన్, కాంచీపురానికి చెందిన నాగరత్నంను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసినట్లు సీఐ నాగరాజరావు తెలిపారు. లారీని స్వాధీనం చేసుకుని, బియ్యాన్ని గోదాముకు తరలించారు.

కాణిపాకంలో అభివృద్ధి పనుల ప్రారంభం


కాణిపాకంలో లడ్డూ పోటు ప్రారంభిస్తున్న మంత్రులు

ఐరాల(కాణిపాకం), మార్చి 4: కాణిపాకంలో రూ.59 కోట్లతో చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలను రాష్ట్ర మంత్రులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, కొట్టు సత్యనారాయణ సోమవారం ప్రారంభించారు. వరసిద్ధుడి ఆలయంవద్ద రూ.150 కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టనున్నట్లు మంత్రి కొట్టు తెలిపారు. రాష్ట్రంలోని అన్ని ఆలయాలలో రద్దీకి అనుగుణంగా ఏర్పాట్లపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోనున్నట్లు చెప్పారు. ఎంపీ రెడ్డెప్ప, ఛైర్మన్ మోహన్‌రెడ్డి, ఈవో వెంకటేశు, ఈఈ వెంకటనారాయణ, నేతలు విజయానందరెడ్డి, జగన్నాథరెడ్డి, సునీల్‌కుమార్, గణేష్‌ప్రసాద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మేం చెబితేనే మీకు పదవులొచ్చాయి

● అసమ్మతి నాయకులపై మంత్రి రోజా భర్త సెల్వమణి వ్యాఖ్యలు

పుత్తూరు అర్బన్, మార్చి 4: 'మా సమ్మతితోనే మీకు పదవులు వచ్చాయి. మండలం మొత్తం వద్దన్నా వడమాలపేటకు చెందిన వైసీపీ నాయకుడు మురళీధర రెడ్డిని జడ్పీటీసీ చేశాం. చక్రపాణిరెడ్డికి శ్రీశైలం ట్రస్ట్ బోర్డు ఛైర్మన్ పదవికి లెటర్ ఇవ్వడంతో పాటు సీఎంవోలో కూడా చెప్పాం. నగరికి చెందిన కేజే కుమార్‌కు స్థానిక నాయకత్వానికి మధ్య కొంత అభిప్రాయబేధాలు ఉండడంతో ఆయనను రాష్ట్రస్థాయి పదవికి ఎంపిక చేయడంలో మా పాత్ర ఉంది' అని మంత్రి రోజా భర్త సెల్వమణి వ్యాఖ్యానించారు. ఆదివారం నగరిలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో మండల కమిటీల సన్మాన కార్యక్రమం సందర్భంగా ఈ వ్యాఖ్యలు చేశారు. మంత్రి రోజా కూడా, ఏ రోజూ తాను వారి క్వారీ వ్యాపారాలకు అడ్డుపడలేదన్నారు.

తగ్గేదేలే!

శిలాఫలకాల తొలగింపుపై జిల్లా అధికారులకు ఫిర్యాదు

వడమాలపేట, మార్చి 4:ప్రభుత్వ భవనాల ప్రారంభోత్సవం, శిలాఫలకాల తొలగింపు వ్యవహారంపై వడమాలపేట జడ్పీటీసీ మురళీధర్‌రెడ్డి, మంత్రి రోజా అసమ్మతి నాయకుడు జిల్లాస్థాయి అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ విషయమై సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వడమాలపేట మండలంలో గత ఆదివారం అప్పలాయగుంట, పత్తిపుత్తూరుల్లో పూర్తయిన సచివాలయ, ఆర్బీకే , పాలవెల్లువ భవనాలను నిబంధనల మేరకు ప్రోటోకాల్ జడ్పీటీసీ సభ్యుడిగా తాను ప్రారంభించినట్లు తెలిపారు. మంత్రి ఒత్తిడితో సంబంధిత పంచాయితీ రాజ్ శాఖ అధికారులు మూడు రోజుల తరువాత వాటిని తొలగించారన్నారు. ఈ అధికారులపై చర్యలు తీసుకోవాలని స్పందన కార్యక్రమంలో కలెక్టర్ లక్ష్మీశకు, ఏఎస్పీ కులశేఖర్‌కు, జడ్పీ సీఈవోకు ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. జడ్పీటీసీ సభ్యుడిగా తనకు సమాచారం లేకుండా మళ్లీ అదే భవనాలను ఆర్భాటంగా మంత్రి రోజా ప్రారంభించారని, ఈ విషయమై చర్యలు తీసుకోవాలని అధికారులను కోరినట్లు తెలిపారు. అధికారులు చర్యలు తీసుకోకుంటే న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తానని చెప్పారు.

వెంకన్న సేవలో సమంత



తిరుమల, మార్చి 4 (ఆంధ్రజ్యోతి):సినీ నటి సమంత సోమవారం ఉదయం తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. వీఐపీ బ్రేక్ సమయంలో ఆలయంలోకి వెళ్లిన ఆమె ముందుగా ధ్వజస్తంభానికి మొక్కుకుని తర్వాత గర్భాలయంలోని మూలమూర్తిని దర్శించుకున్నారు. అనంతరం ఆలయం వెలుపలకు వచ్చిన సమంతను చూసేందుకు యాత్రికులు ఉత్సాహం చూపారు. ఆమెతో కలిసి సెల్ఫీలు తీసుకునేందుకు ఎగబడ్డారు.

శ్రీవారి హుండీ ఆదాయం రూ.4.20 కోట్లు

తిరుమల, మార్చి 4 (ఆంధ్రజ్యోతి): తిరుమల వేంకటేశ్వరస్వామి హుండీ ఆదాయం రూ.4.20 కోట్లు లభించింది. శనివారం ఉదయం నుంచి రాత్రి వరకు భక్తులు సమర్పించిన హుండీ కానుకలను ఆదివారం పరకామణి లెక్కింపులు నిర్వహించారు. ఈమేరకు ఆదాయం లభించినట్టు సోమవారం ఉదయం టీటీడీ ప్రకటించింది. ఆదివారం 76,876 మంది భక్తులు శ్రీవారిని దర్శించుకున్నారు. 23,424 మంది తలనీలాలు సమర్పించారు.

దొంగ ఓట్లు వేసుకునేందుకే ఎస్పీ బదిలీ

● మలికా గర్గ్ బదిలీపై టీడీపీ, జనసేన ఆందోళన

తిరుపతి, మార్చి 4 (ఆంధ్రజ్యోతి): తిరుపతి ఎస్పీ మలికా గర్గ్ బదిలీపై విపక్షాలు మండిపడ్డాయి. వైసీపీ నేతల ఒత్తిళ్లతోనే బాధ్యతలు చేపట్టిన మూడు వారాలు కూడా కాకుండానే ఆమెను హఠాత్తుగా బదిలీ చేశారంటూ ఆందోళన చేపట్టాయి.టీడీపీ-జనసేన శ్రేణులు సోమవారం ఉదయం ఎన్టీఆర్ విగ్రహం వద్ద నిరసనకు దిగాయి. తిరుపతి ప్రశాంతతను కాపాడాలని, ఎస్పీ బదిలీ నిర్ణయా న్ని వెనక్కి తీసుకోవాలన్న నినాదాలతో హోరెత్తించాయి. సమాచా రం అందుకున్న పోలీసులు నిరసనకారులను అదుపులోకి తీసుకుని వెస్ట్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ మాట్లాడుతూ ఎన్నికల్లో వైసీపీ అరాచకాలను ఉపేక్షించబోదన్న అనుమానంతోనే సిన్సియర్ అధికారిగా పేరున్న గర్గ్‌ను అర్థంతరంగా బదిలీ చేశారని మండిపడ్డారు. ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన ఆమె పార్టీలకతీతంగా పారదర్శకంగా పనిచేయడం అధికార పార్టీ నేతలకు మింగుడుపడలేదన్నారు.రాబోయే ఎన్నికల్లో కూడా దొంగ ఓట్లతో గెలవాలని భావిస్తున్న వైసీపీ నేతలు ఎస్పీ అడ్డుకట్ట వేస్తుందని భావించే బదిలీ చేయించారన్నారు. మరో నాలుగు రోజుల్లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుపుకుంటుండగా నిజాయితీ కలిగిన మహిళా పోలీస్ అధికారిని బదిలీచేయడం బాధాకరమన్నారు. ఆందోళన చేస్తున్న వారిలో 24మందిని అదుపులోకి తీసుకుని వెస్ట్ పోలీస్ స్టేషన్‌కు తరలించిన పోలీసులు బైండోవర్ కేసులు పెట్టారు. మధ్యాహ్నం 2.30 గంటలపైన సంతకా లు తీసుకుని విడుదల చేశారు. పోలీసులు అదుపులోకి తీసుకున్నవారిలో టీడీపీ నాయకులు నరసింహ యాదవ్, మబ్బు దేవనారాయణ రెడ్డి, ఆర్సీ మునికృష్ణ, పులుగోరు మురళీకృష్ణా రెడ్డి, ఊకా విజయకుమార్, డాక్టర్ కోడూరు బాలసుబ్రమణ్యం, బుల్లెట్ రమణ, చినబాబు, కంకణాల రజనీకాంత్ నాయుడు, రుద్రకోటి సదాశివం, మునిశేఖర్ రాయల్, పెరుమాళ్ మధు, ఆముదాల తులసీరాం, కరాటే చంద్ర, మునిరామయ్య, వేణుగోపాల నాయుడు, జయకుమా ర్, ఆనంద నాయుడు, పూజారి రాజారాం, జనసేన నాయకులు రాజారెడ్డి, ముక్కు సత్యవంతుడు, కొండ రాజా, దినేష్, రాజేష్, రుద్ర కిషోర్ తదితరులున్నారు. టీడీపీ నాయకులు రవినాయుడు, బ్యాంకు శాంతమ్మ, హేమ, అనిత, విశ్వనాథం తదితరులు వెస్ట్ పోలీస్‌స్టేషన్ వద్దకు చేరుకుని ఆందోళనకారులకు సంఘీభావం ప్రకటించారు.

నేత్రపర్వం...ధ్వజారోహణం

● శివనామస్మరణతో మార్మోగిన ముక్కంటి ఆలయం ● వెండి అంబారీపై ఆది దంపతుల పుర విహారం




ధ్వజారోహణ పూజలు చేస్తున్న అర్చకులు

శ్రీకాళహస్తి, మార్చి 4 : శ్రీకాళహస్తీశ్వరాలయ శివరాత్రి ఉత్సవాల్లో భాగంగా సోమవారం సాయంత్రం ధ్వజా రోహణ వేడుక వేదోక్తంగా జరిగింది.మధ్యాహ్నం ప్రారంభమైన వేడుక సాయంత్రం వరకూ జరగ్గా భక్తుల శివనామ స్మరణతో ఆలయం మార్మోగింది.ఉదయం స్వామి అమ్మవార్ల మూలమూర్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంత్ర జలాలను ఆలయంలో చల్లుతూ శుద్ధి చేశారు. అలంకార మండపంలో స్వామి, అమ్మవార్లు వెండి అంబారీ వాహనంపై ఆశీనులయ్యారు, వినాయకుడు, సుబ్రహ్మణ్య స్వామి, చండికేశ్వరుడి ఉత్సవమూర్తులను విశేషంగా అలంకరించి హారతులు సమర్పించారు. అనంతరం ఆలయం నుంచి శివయ్య గోపురం, రాజగోపురం మీదుగా వాహనాల మండపం వద్దకు తీసుకువచ్చారు.పంచమూర్తుల ఊరేగింపు చతుర్మాడ వీధుల్లో కనులపండువగా సాగింది. అనంతరం పంచమూర్తులను స్వామివారి గర్భాలయం వద్ద ఉన్న స్వర్ణతాపడ ధ్వజస్తంభం వద్ద కొలువుదీర్చారు. అలాగే ఉమాదేవి సమేత చంద్రశేఖర స్వామి త్రిశూలానికి ధ్వజస్తంభం వద్ద ప్రత్యేక పూజలు చేశారు. అంతకు ముందు ధ్వజారోహణం చేసే కొడి దారాన్ని పురవీధుల్లో సాంప్రదాయబద్ధంగా ఊరేగించారు. కలశ స్థాపనతో వేదోక్తంగా సంకల్ప పూజలు నిర్వహించారు. వేద మంత్రోచ్చారణల మధ్య హోమం, పూజాది కైంకర్యాలు నిర్వహించాక ధ్వజస్తంభానికి దర్భధారణ చేశారు. మంగళ వాయిద్యాలు, మేళ తాళాల మధ్య భక్తులు సమర్పించిన కొడి చీరలను ధవళ పతాకంతో కలిపి సకల దేవతలకు ఆహ్వానం పలుకుతూ ధ్వజస్తంభానికి అధి రోహింపజేశారు.సాయంత్రం ఆరుగంటలకు ఆలయంలోని యాగశాలలో కలశస్థాపనతో విశేష పూజలు చేశారు. చతుర్మాడ వీధుల్లో వెలసిన నవ సంధి వినాయకులను శివపార్వతుల కళ్యాణానికి విచ్చేయాలంటూ క్షేత్రధర్మంగా అర్చకులు ఆహ్వానం పలికారు. రాత్రి వెండి అంబారీ వాహనంపై స్వామి అమ్మవార్లు పురవీధుల్లో ఊరేగి భక్తులకు దర్శనమిచ్చారు.ముందుగా ప్రచార రథం, స్వాగత తోరణాలు, గొడుగులు, మంగళ వాయిద్యాలు, కోలాట నృత్యాలు, వివిధ కళాకారుల వాయిద్యాలు, వేషధారుల ప్రదర్శనలు ఊరేగింపులో భక్తులను ఆకట్టుకున్నాయి.అనువంశిక ప్రధాన అర్చకులు డాక్టర్ స్వామినాథన్ గురుకుల్, ప్రధాన అర్చకులు, ఆలయ మాజీ ఛైర్మన్ అంజూరు శ్రీనివాసులు, ఈవో నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.ఉదయం ఊరేగింపులో డిప్యూటీ సీఎం నారాయణ స్వామి, ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన రెడ్డి పాల్గొన్నారు.

నేడు భూత, శుక వాహన సేవలు

శివరాత్రి ఉత్సవాల్లో మంగళవారం భూతరాత్రిని పురస్కరించుకుని భూత గణాలకు ఆధిపత్యం వహిస్తున్న పరమేశ్వరుడు భూత వాహనంపై, ఆయన దేవేరి జ్ఞానప్రసూనాంబిక చిలుక వాహనంపై పురవీధుల్లో ఊరేగనున్నారు. ఉదయం సూర్య ప్రభపై స్వామివారు, చప్పరంపై అమ్మవారు ఊరేగనున్నారు.


వెండి అంబారీపై ఆది దంపతుల ఊరేగింపు

రెస్కోలో ఉద్యోగాలపై విచారణ జరపాలి

● 'స్పందన'లో సీపీఐ నేతల ఫిర్యాదు ● కలెక్టరేట్ వద్ద ఆందోళన

చిత్తూరు, మార్చి 4: కలెక్టరేట్‌లో సోమవారం స్పందన కార్యక్రమం జరిగింది. బాధితుల నుంచి అధికారులు వినతిపత్రాలను స్వీకరించారు. వీటిలో కొన్నింటిని పరిశీలిస్తే.. కుప్పం రెస్కోలో ఉద్యోగ నియామకాల పట్ల కలెక్టర్ జోక్యం చేసుకుని పాలకవర్గంపై సమగ్ర విచారణ చేపట్టాలని సీపీఐ జిల్లా కార్యదర్శి నాగరాజు డిమాండ్ చేశారు. కుప్పం రెస్కో సంస్థలో పదవీ విరమణ పొందిన స్థానంలో రెస్కో పాలకవర్గం నిబంధనలకు విరుద్ధంగా నియామకాలు చేపట్టడాన్ని వ్యతిరేకిస్తూ కలెక్టరేట్ వద్ద ధర్నా చేశారు. స్పందన కార్యక్రమంలోనూ ఫిర్యాదు చేశారు. రెస్కోలో పదవీ విరమణ పొందిన సుబ్రహ్మణ్యం స్థానంలో ఎండీగా ఉద్యోగం పొందడానికి ఎలాంటి అర్హత లేని వారిని పాలకవర్గం నియమించడం సరైన పద్ధతి కాదన్నారు. రెస్కో ఎండీగా ఉండటానికి కనీస విద్యార్హత, నియమ నిబంధనలు ఉన్నప్పటికీ వాటన్నింటికీ పట్టించుకోకుండా పాలకవర్గం నియమించడంపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయన్నారు. కలెక్టర్ జోక్యం చేసుకుని పూర్తి స్థాయిలో విచారణ జరపాలని డిమాండ్ చేశారు.

రైతులకు పరిహారం ఇవ్వాలి

సీఎంసీ ఆస్పత్రికి భూములిచ్చిన రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని డీహెచ్‌పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నాగరాజన్ డిమాండు చేశారు. గుడిపాల మండలంలోని 190 రామాపురం దళితులకు సంబంధించిన భూములను సీఎంసీ ఆస్పత్రి కోసం ప్రభుత్వం సేకరించిందన్నారు. 2009లో భూములను తీసుకున్నా ఇప్పటి వరకు నష్టపరిహారం ఇవ్వలేదన్నారు. కలెక్టర్ చొరవ తీసుకుని పరిహారం అందేలా చూడాలని కోరారు.

పోలీసు స్పందనకు 23 ఫిర్యాదులు

జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన స్పందన కార్యక్రమానికి 23 మంది తమ సమస్యలను ఎస్పీ జాషువా దృష్టికి తీసుకెళ్ళారు. వీటిలో ఆస్తి తగాదాల కింద 8, చీటింగ్ 4, వేధింపులు 4, భూ తగాదాలు 3, కుటుంబ తగాదాలు 2, ఇంటి తగాదా ఒకటి, భర్త వేధింపులు ఒకటి చొప్పున అర్జీలు అందాయి. ఏఎస్పీ అరీఫుల్లా, ఎస్బీ డీఎస్పీ సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వీవోఏలకు 64 సర్క్యులర్‌ను రద్దు చేయాలి

వీవోఏలకు ప్రమాదకరమైన సర్క్యులర్ 64ను వెంటనే రద్దు చేయాలని సీఐటీయూ ఆధ్వర్యంలో సోమవారం ధర్నా నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం వీవోఏలకు మూడు సంవత్సరాల కాలపరిమితి పెడుతూ సర్క్యులర్ 64ను తీసుకురావడం దుర్మార్గమని సీఐటీయూ జిల్లా గౌరవాధ్యక్షుడు వాడ గంగరాజు అన్నారు. వీవోఏలకు జెండర్ విధానాన్ని రద్దు చేయాలని, కనీసన వేతనాలను అమలు చేయాలని, రాజకీయ వేధింపులను మానుకోవాలని డిమాండ్‌చేశారు. యూనియన్ నేతలు శీను, రాజశేఖర్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.


కలెక్టరేట్ వద్ద ధర్నా చేస్తున్న వీవోఏలు

కలెక్టరేట్ స్పందనకు 327 అర్జీలు

కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన స్పందనకు 327 మంది హాజరై సమస్యలను అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. ఇందులో రెవెన్యూశాఖకు 279, జిల్లా పౌరసరఫరాలశాఖకు 14, పోలీసుశాఖకు 4, జిల్లా ఎంప్లాయిమెంట్‌శాఖకు 3 అర్జీలు అందగా మిగిలిన శాఖలకు అర్జీలు అందాయి.


బాధితులతో మాట్లాడుతున్న డీఆర్వో పుల్లయ్య

సారొస్తారని.. సమస్యలు చెప్పాలని..!

● నిరీక్షించి.. ఉసూరుమంటూ వెనుదిరిగిన బాధితులు ● 'స్పందన'లేని చిత్తూరు రెవెన్యూ అధికారులు



చిత్తూరు రూరల్: తహసీల్దారు సారొస్తారని.. తన సమస్య విన్నవించాలని నిరీక్షించి.. నీరసించి.. చెట్టుకింద దిమ్మెపై పడుకున్న 80 ఏళ్ల వ్యక్తిని చూశారా? ఈయనది చిత్తూరు మండలం అనుపల్లి హరిజనవాడ. పేరు జాన్. తన 5.20 ఎకరాల భూమి సంబంధించిన పాసు పుస్తకం 15 ఏళ్ల క్రితం ఇంట్లో జరిగిన అగ్నిప్రమాదంలో కాలిపోయింది. కొత్త పాసు పుస్తకం కోసం వందలసార్లు అర్జీలు సమర్పించారు. సరిగా కూడా నడవలేని స్థితిలో కార్యాలయానికి వస్తున్నా.. అధికారులు పట్టించుకోవడం లేదు. ఇప్పుడొచ్చిన తహసీల్దార్‌కు తన గోడు చెప్పుకొందామని అనుకున్నారు. సాధారణ రోజుల్లో చిత్తూరు తహసీల్దార్ అర్జీదారులను కలవరట. అందుకని సోమవారం వరకు ఆగి.. స్పందనలో అర్జీ ఇవ్వడానికి ఉదయాన్నే వచ్చారు. తహసీల్దారు పని నిమిత్తం బయటకు వెళ్లారని ఉద్యోగులు చెప్పారు. డీటీ కూడా వెళ్లారట. మంత్రి కార్యక్రమంలో ప్రొటోకాల్ కోసం ఆర్ఐ వెళ్లారు. అర్జీలు తీసుకునే వారే లేరు. దీంతో ఇలా చెట్టు కింద మధ్యాహ్నం వరకు ఎదురు చూశారు. చివరకు అధికారులు రాకపోవడంతో వచ్చే సోమవారం వరకు ఆగాల్సిందేనా అంటూ ఆవేదనతో ఇంటిదారి పట్టారు. ఇంకా ఎన్నేళ్లు తిప్పించుకుంటారని బాధపడుతూ వెళ్లారు.

పట్టాకోసం ఎస్టీలు..



చిత్తూరు నగరం రెడ్డిగుంట ఎస్టీ కాలనీకి చెందిన ఎస్టీలకు కొంత భూమి ఉంది. అందులోని కాస్త పంటలు వేసుకొని కుటుంబాన్ని పోషించుకుంటున్నారు. ఈ భూమికి పట్టా లేదు. ఈ భూ పంపిణీలో పట్టాలు ఇప్పిస్తామని చెప్పి ఓ ఉద్యోగి వీరి వద్ద కొంత మొత్తం తీసుకున్నట్లు తెలుస్తోంది. 8 మందిలో ఇద్దరికి పట్టా వచ్చింది. మిగతా ఆరుగురికి రాలేదు. తమ సమస్యను తహసీల్దార్‌కు చెప్పేందుకు వచ్చిన వీరు.. మధ్యాహ్నం వరకు వేచి చూసి వెనుదిరిగారు. ఇలా పలువురు బాధితులు నిరాశతో వెళ్లారు. 'స్పందన' రోజు అధికారులంతా కార్యాలయాల్లో అందుబాటులో ఉండాలన్నది నిబంధన. కానీ, తహసీల్దారు కార్యాలయంలో 'స్పందన' లేకపోవడంపై విమర్శలు వస్తున్నాయి.

గంజాయి స్మగ్లింగ్‌లో ప్రజాప్రతినిధి హస్తం

● అరెస్టు చేస్తారన్న భయంతోనే ఎస్పీని బదిలీ చేయించారు ● బీజేపీ నేతల సంచలన ఆరోపణ

తిరుపతి(తిలక్‌రోడ్), మార్చి 4: గంజాయి స్మగ్లింగ్‌లో స్థానిక ప్రజాప్రతినిధి హస్తం వున్నట్లు ఎస్పీ విచారణలో బయటపడటంతో ఎక్కడ అరెస్టు చేస్తారో అనే భయంతోనే ఎస్పీ మలిక గార్గ్‌ను బదిలీ చేయించారని బీజేపీ అధికార ప్రతినిధులు భానుప్రకాష్‌రెడ్డి, సామంచి శ్రీనివాస్ ఆరోపించారు. సోమవారం తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ పుణ్యక్షేత్రమైన తిరుపతిని వైసీపీ నాయకులు గంజాయివనంగా మార్చేశారంటూ ధ్వజమెత్తారు. దొంగ ఓట్లు, గంజాయి స్మగ్లింగ్, టీడీఆర్ బాండ్ల అవినీతిపై ఎస్పీ మలిక గార్గ్ నివేదిక తయారు చేస్తోందని తెలిసి ఎక్కడా తనను అరెస్టు చేస్తారో అనే భయం, ఎన్నికలకు ముందు ఇవన్నీ జరిగితే వైసీపీకి చెడ్డపేరు వస్తుందనే ఆలోచనతో ఎస్పీని బదిలీ చేయించారని ఆరోపించారు. నిజాయితీగా పనిచేసినందుకే వైసీపీ ప్రభుత్వం బదిలీ బహుమానాన్ని ఒక మహిళా అధికారికి అందించడం సిగ్గుచేటన్నారు. ఇప్పటికే వైసీపీ మాట విని ఓ ఐపీఎస్ అధికారి సస్పెండయ్యారని గుర్తు చేశారు.అధికార పార్టీ నాయకులు మాట వినకపోవడం ఓ కారణమైతే నిక్కచ్చిగా ఎన్నికల విధులు నిర్వర్తించాలని పోలీసు యంత్రాంగానికి సమావేశాల్లో ఎస్పీ చెప్పడం వైసీపీ నాయకులకు మింగుడుపడలేదన్నారు.ఈ విషయంపై ముఖ్యమంత్రే జవాబు చెప్పాలన్నారు.బదిలీ చేసిన ఎస్పీని వెంటనే తిరిగి తిరుపతికి బదిలీ చేయాలని, లేకుంటే కేంద్ర, రాష్ట్ర ఎన్నికల సంఘాలకు ఫిర్యాదు చేస్తామని, అవసరమైతే హైకోర్టుకు వెళతామని స్పష్టం చేశారు.బీజేపీ నాయకులు వరప్రసాద్, జీవన్, భాస్కర్, అజయ్‌కుమార్,శేఖర్,నాదముని తదితరులు పాల్గొన్నారు.


తిరుపతిని వైసీపీ నాయకులు గంజాయివనంగా మార్చేశారంటూ తులసిమొక్కను చూపుతున్న భానుప్రకాష్‌రెడ్డి

పాఠకులకు ముఖ్యగమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడివిటి

టీడీపీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

● బాబు ష్యూరిటీపై విస్తృత ప్రచారం కల్పించండి ● ఎన్నికల్లో వైసీపీకి గట్టిగా బుద్ధిచెప్పండి ● ప్రజలకు టీడీపీ శ్రేణుల పిలుపు



ములకలచెరువు సమావేశంలో మాట్లాడుతున్న తంబళ్లపల్లె టీడీపీ అభ్యర్థి దాసరిపల్లె జయచంద్రారెడ్డి



మదనపల్లెలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే దొమ్మలపాటి రమేశ్

మదనపల్లెటౌన్/ములకలచెరువు, మార్చి 4: రానున్న సార్వత్రిక ఎన్నిక ల్లో టీడీపీ గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని టీడీపీ శ్రేణు లు ప్రజలకు పిలుపునిచ్చాయి. 58 నెలల వైసీపీ పాలనలో రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టిన సీఎం జగన్ ఇప్పుడు సచివాలయాన్ని కూడా రూ.370 కోట్లకు తాకట్టు పెట్టేశాడని, మళ్లీ జగన్ అధికారంలోకి వస్తే ప్రజల ఆస్తులను కూడా తాకట్టు పెట్టేస్తాడని మదనపల్లె టీడీపీ ఇన్ చార్జి, మాజీ ఎమ్మెల్యే దొమ్మలపాటి రమేశ్ ధ్వజమెత్తారు. సోమవారం స్థానిక టీడీపీ కార్యాలయంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో దొమ్మలపాటి మాట్లాడుతూ సంపద సృష్టించలేక ప్రజలపై భారం పడే లా ప్రభుత్వ ఆస్తులను తనఖా పెట్టడం జగన్ చేతకాని తనమన్నారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీని గెలిపించి చంద్రబాబును సీఎం చేస్తేనే రాష్ట్ర అభివృద్ధి జరుగుతుందన్నారు. కార్యక్రమంలో దొమ్మలపాటి యశశ్విరాజ్, భవానిప్రసాద్, దేవరింటి శ్రీనివాసులు, మేకల రెడ్డిశేఖర్, యర్రబెల్లి వెంకటరమణారెడ్డి, చల్లా నరసింహులు, కత్తి అరుణ్ పాల్గొన్నారు.

● వైసీపీపై యుద్ధానికి సిద్ధం కావాలని తంబళ్లపల్లె నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి దాసరిపల్లె జయచంద్రారెడ్డి పిలుపు నిచ్చారు. ములకల చెరువులోని పార్టీ కార్యాలయంలో సోమవారం జరిగిన టీడీపీ సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇప్పటి నుంచి ఈ 40 రోజులు మనకు చాలా కీలకమన్నారు. బాబు ష్యూరిటీ .. భవిష్యత్తు గ్యారెంటీ పథకాలైన సూపర్ సిక్స్‌లను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే అధినేత చంద్రబాబునాయుడు సహకారంతో నియోజకవర్గంలో ఇండస్ట్రియల్ ఐటీ క్యారిడార్ ఏర్పాటు చేస్తామన్నారు. ఈ సమావేశంలో టీడీపీ మండల అధ్యక్షులు పాలగిరి సిద్ధా, వైజీ సురేంద్రయాదవ్, నారాయణస్వామిరెడ్డి, బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు సురేంద్రయాదవ్, మాజీ జడ్పీటీసీ సభ్యుడు కువైట్ శంకర్, బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి గుత్తికొండ త్యాగరాజు, నేతలు చెన్న కిష్టా, కేవీ రమణ, కేశవులు, యర్రగుడి సురేష్, రవి నాయుడు, శివన్న, చంద్రశేఖర్, నాగేంద్ర, ఆరు మండలాల నాయకులు పాల్గొన్నారు.



వాల్మీకిపురంలో భవిష్యత్తు గ్యారంటీ ప్రచారంలో టీడీపీ, జనసేన నాయకులు

సీఎం జగన్ ఓటమిని సర్వేలు తేల్చేశాయి..

వాల్మీకిపురం, మార్చి 4: రానున్న ఎన్నికల్లో సీఎం వైఎస్ జగన్ ఓటమి ని అన్ని సర్వేలు బట్టబయలు చేసి తేల్చి చెప్పాయని వాల్మీకిపురం మండల టీడీపీ అధ్యక్షుడు మల్లికార్జునరెడ్డి పేర్కొన్నారు. సోమవారం మండలంలోని ప్యారంపల్లె, గొల్లపల్లె, తదితర ప్రాంతాలలో బాబు షూరిటీ.. భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం చేపట్టారు. ఈసందర్భంగా టీడీపీ, జనసేన ఉమ్మడి మేనిఫెస్టోతో రూపొందించిన సంక్షేమ పథకాల కరపత్రాలను ఇంటింటా పంపిణీ చేస్తూ ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం ఐదేళ్ల పాలనలో దౌర్జన్యాలు, దాడులు, అక్రమ కేసులతో ప్రజలకు ఇబ్బదులకు గురి చేసిందని విమర్శించారు. ప్రజలంతా గమనిస్తున్నారని వచ్చే ఎన్నికల్లో టీడీపీ, జనసేన ఉమ్మడి ప్రభుత్వానికి అధికారం కట్టబెట్టడం ఖాయమన్నారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ వల్లిగట్ల వెంకటరమ ణ, జిల్లా పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు వెంకటరమణ, టీడీపీ పీలేరు మైనార్టీ అధ్యక్షులు సయ్యద్ బాషా, రాజంపేట పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ రాజేంద్రాచారి, మాజీ సింగిల్‌విండో అధ్యక్షుడు కోసూరి రమేష్, నాయకులు పీవీ నారాయణ, చంద్రమౌళి, తెలుగు యువత చాను, కువైట్ సయ్యద్‌బాషా, డిష్ బ్రదర్స్, అడ్వకేట్ రమణ, స్వర్ణలత, టీడీపీ, జనసేన పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చోరీ కేసులో నిందితుడి అరెస్టు బంగారు, వెండి ఆభరణాలు స్వాధీనం



చోరీ కేసు వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ ప్రసాద్‌రెడ్డి, సీఐ శేఖర్

మదనపల్లె, మార్చి 4: ఓ ఇంట్లో చోరీ చేసిన నిందితుడిని పోలీసులు అరెస్టు చేసి అతని నుంచి రూ.10లక్షల విలువ చేసే బంగారు, వెంబడి ఆభరణాలతోపాటు ద్విచక్రవాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. తాలూకా పోలీస్‌స్టేషన్‌లో సోమవారం సీఐ ఎన్.శేఖర్‌తో కలసి డీఎస్పీ ప్రసాద్‌రెడ్డి కేసు వివరాలను మీడియాకు వెల్లడించారు. మదనపల్లె మండలం అంకిశెట్టిపల్లెకు చెందిన ఎం.రెడ్డిశేఖర్‌రెడ్డి నివాసంలో గతనెల 7వ తేదీన.. నెల్లూరు జిల్లా మనుబోలు మండలం అక్కంపేటకు చెందిన అజారుద్దీన్ చోరీకి పాల్పడ్డారు. ఓ ప్రైవేటు సంస్థలో ఫుడ్ డెలివరీ బాయ్‌గా పనిచేస్తున్న అతను..ఫుడ్‌ఆర్డర్‌పై రెడ్డిశేఖర్‌రెడ్డి ఇంటికి వచ్చేవాడు. ఈ క్రమంలో ఆ కుటుంబం..గ్రామానికి సమీపంలోని ఇటుకల బట్టీ పనులు చేస్తోంది. అక్కడికి వెళ్లే క్రమంలో ఇంటితాళాలు..ఇంటి కిటికీలో పెట్టి వెళ్లేవారు. దీన్ని గమనించిన అజారుద్దీన్. ఇంట్లో చోరీకి పాల్పడ్డాడు. ఆలస్యంగా గుర్తించిన కుటుంబీకులు..తాలూకా పోలీసులకు ఫిర్యాదు చేయడంతో గత నెల 24న కేసు నమోదు చేసి కేసు విచారణలో భాగంగా పోలీసులు సీసీపుటేజీ, ఇతర సాంకేతికత ఆధారంగా నిందితుడ్ని గుర్తించి సోమవారం అరెస్టు చేశారు. ఇందులో భాగంగా నిందితుని నుంచి 157 గ్రాముల బంగారం, 200 గ్రాముల వెండి, చోరీకి వినియోగించిన ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నట్లు డీఎస్పీ వివరించారు. ఈ కేసులో ప్రతిభ కనబరిచిన సీఐ ఎన్.శేఖర్, ఎస్ఐ రవికుమార్, వెంకటేష్, రాఘవరెడ్డి, హర్షలను అభినందించారు.

టేకు కొయ్యల లారీ సీజ్‌పై విచారణ

మదనపల్లె టౌన్, మార్చి 4: నిమ్మనపల్లె మండలం నుంచి తమిళనాడు రాష్ట్రం గుడియాత్తంకు టేకు కొయ్యలు రవాణా చేస్తున్న లారీ సీజ్ విషయమై సోమవారం మదనపల్లె సబ్ డీఎఫ్‌వో శ్రీనివాసులు విచారణ చేపట్టారు. మదనపల్లె ఎఫ్ఆర్‌వో మదనమోహన్‌రెడ్డి సమక్షంలో వాల్మీకిపురం సెక్షన్ ఆఫీసర్ సుధాకర్, సిబ్బందిని విచారించారు. ఈ సందర్భంగా విలేకర్లతో సబ్‌డీఎఫ్‌వో మాట్లాడుతూ దీనిపై లోతుగా దర్యాప్తు చేసి నివేదికలను డీఎఫ్‌వోకు పంపుతామని పేర్కొన్నారు.

వ్యక్తి అరెస్ట్..మద్యం స్వాధీనం

నిమ్మనపల్లి, మార్చి 4: గుట్టుచప్పుడు కాకుంగా బెల్ట్‌షాపును నిర్వహిస్తున్న ఓ వ్యక్తిని అరెస్ట్ చేసి అతని వద్ద నుంచి 20 మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకొన్నట్లు ఎస్ఐ లోకేష్‌రెడ్డి తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ రాచవేటివారిపల్లి పంచాయతి దిగువమాచిరెడ్డిగారిపల్లికి చెందిన శ్రీనివాసులు(48) మదనపల్లి నిమ్మనపల్లి తదితర ప్రాంతాలలో మద్యం తెచ్చి అధిక ధరకు విక్రయిస్తున్నాడని సమాచారం రావడంతో సిబ్బందితో దాడులు నిర్వహించి అతని వద్ద నుంచి 20 మద్యం బాటాళ్లను స్వాధీనం చేపుకొని అరెస్ట్ చేసినట్లు తెలిపారు.

యువతిపై లైంగికదాడి.. అరెస్టు

బి. కొత్తకోట, మార్చి4: ఓ యువతిపై లైంగిక దాడికి పాల్పడిన యువకుడిపై కేసు నమోదు చేసి సోమవారం అరెస్టు చేసినట్లు బి. కొత్తకోట సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సూర్యనారాయణ తెలిపారు. అదృశ్యం కేసులో ఉన్న యువతి స్టేషన్‌కు వచ్చి, తనను యువకుడు పెళ్లి చేసుకుంటానని నమ్మించి, లైంగికదాడికి పాల్పడ్డాడని చెప్పడంతో నిందితుడిపై పోక్సోయాక్ట్ కింద కేసు నమోదుచేశామని, సదరు నిందితుడు మదనపల్లె రోడ్డులోఉండగా, అదుపులోకి తీసుకొన్నామన్నారు. తదుపరి చర్య నిమిత్తం జువైనల్ బోర్డు తిరుపతికి తరలించామని సీఐ తెలిపారు.

జాబ్ మేళాలో 139 మంది ఎంపిక



ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులతో అధ్యాపకులు

పీలేరు, మార్చి 4: పీలేరులోని సంజయ్ గాంధీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం జరిగిన మెగా జాబ్ మేళాలో పీలేరు, మదనపల్లె, పుంగనూరు, కలికిరి కళాశాలలకు చెందిన 139 మంది విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికయ్యారు. పీలేరు నోడల్ రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో జరిగిన జాబ్ మేళాలో బిగ్ సీ, ముత్తూట్ ఫైనాన్స్, మెడ్ ప్లస్, పర్పోల్ కెల్లీ సంస్థలు పాల్గొన్నాయి. ఆయా సంస్థల హెచ్‌ఆర్‌లు 400 మంది విద్యార్థులను ఇంటర్వ్యూలు చేసి ఉద్యోగాల కోసం 139 మందిని ఎంపిక చేశారు. ఈ సందర్భంగా పీలేరు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ ఉద్యోగాలకు ఎంపికైన వారికి నెలకు రూ.18,500ల వేతనం లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పుంగనూరు, మదనపల్లె కళాశాలల ప్రిన్సిపాళ్లు డాక్టర్ రాజశేఖర్, డాక్టర్ కృష్ణవేణి, బీటీ కళాశాల అధ్యాపకులు డాక్టర్ శ్రీనివాసులు, కలికిరి అధ్యాపకులు రేఖ పాల్గొన్నారు.

పీలేరు బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా బీసీ పురుషోత్తం రెడ్డి



పీలేరు, మార్చి 4: పీలేరు బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా బీసీ పురుషోత్తం రెడ్డి ఎన్నికయ్యారు. పీలేరు కోర్టు ప్రాంగణంలో సోమవారం బార్ అసోసియేషన్ ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో అధ్యక్షుడిగా పురుషోత్తంరెడ్డి, ఎ.నరసింహారెడ్డి ఉపాధ్యక్షుడిగా, జాయింట్ సెక్రటరీగా పి.నాగభూషణం, ట్రెజరర్‌గా బి.శేషాద్రి, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రటరీగా ఎస్.నిరంజన్ కుమార్, లైబ్రరీ సెక్రటరీగా పూజారి యల్లయ్య ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శిగా ఆర్.చంద్రశేఖర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కొత్తగా ఎన్నికైన వారికి న్యాయవాదులు అభినందనలు తెలిపారు.

వారపుసంత, బస్టాండు గేటు బహిరంగ వేలం

నిమ్మనపల్లి, మార్చి 4: మండలంలోని స్థానిక పంచాయతీకి చెందిన వారపుసంత, బస్టాండు గేటు బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు ఈవోపీఆర్‌డీ చలపతిరావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏడాది కాలానికి సంబంధించి వారపుసంత, బస్టాండు గేటును ఈనెల 7వతేది (గురువారం) స్థానిక పంచాయతీ కార్యాలయంలో ఉదయం 11గంటలకు బహిరంగ వేలం వేయన్నుట్లు తెలిపారు. వేలం పాటలో పాల్గొనే వారు వారపుసంతకు డిపాజిట్ రూ.లక్ష 30వేలు, బస్టాండుగేటుకు సంంంధించి రూ.66వేలను చెల్లించి పాటలో పాల్గొనాలన్నారు. అయితే పంచాయతీకి గతంలో ఎటువంటి బకాయిలు ఉండని వారు అర్హులన్నారు.

సాఫ్ట్‌వేరు ఉద్యోగులు రూ.2లక్షలు వితరణ



కిశోర్‌కుమార్‌రెడ్డికి చెక్కును అందజేస్తున్న సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు

కలకడ, మార్చి 4:బెంగళూరు సాఫ్ట్‌వేర్ ఉద్యోగులైన పీలేరుకు చెందిన షఫీ, రఫీ, తిరుమలేష్, నరేష్ మిత్రబృందం రూ.2లక్షలు వితరణగా అందించారు. గత నెల 11న బెంగుళూరు ఐటీడీపీ ఆధ్వర్యంలో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పీలేరు నియోజకవర్గంలోని సమస్యల పరిష్కారానికి తమకు అవకాశభాగ్యం కల్పించాలని ఆయనకు విన్నవించుకున్నారు. ఈకోవలో కోన హైస్కూల్ విద్యార్థులు భోజన సమయంలో ఇబ్బందులు పడుతున్న సమస్య వారి దృష్టికి వచ్చింది. పాఠశాలలో సౌకర్యాల కల్పనకు రూ.2 లక్షల చెక్కును టీడీపీ నేత నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డికి అందజేశారు. అలాగే రాష్ట్రంలో టీడీపీ అధికారానికి పీలేరు నియోజకవర్గంలో అత్యధిక మెజారిటీకి కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర బీసీ కార్యదర్శి పురం రామూర్తి, హరి, షరీఫ్‌ఖాదర్, బాదుల్లా, కిరణ్, సురేష్, శేఖర్, బాబాజీ, షఫీ, రమణనాయక్, చంద్రమోహన్, గురుస్వామి పాల్గొన్నారు.

24న వాల్మీకి బోయల శంఖారావ సభ



సమావేశంలో మాట్లాడుతున్న పొదల నరసింహులు

మదనపల్లె అర్బన్, మార్చి 4: వాల్మీకి ఎస్టీ సాధన కోసం మదనపల్లెలో ఈ నెల 24న వాల్మీకి బోయల శంఖారావ సభను నిర్వహిస్తున్నట్లు ఆ కమిటీ అధ్యక్షుడు పొదల నరసింహులు పేర్కొన్నారు. సోమవారం వాల్మీకి సంఘాలు ఐక్యంగా కమిటీ ఏర్పడి శంఖారావ సభ నిర్వహిస్తునట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 40 ఏళ్లుగా వాల్మీకి బోయల ఎస్టీ సాధన కోసం అనేక ఆందోళనలు నిర్వహించామన్నారు. అయితే పాలక పక్షం, ప్రతిపక్ష నాయకులు హామీలు ఇచ్చి అధికారం రాగానే వాటిని తుంగలో తొక్కుతున్నారని ఆరోపించారు. దీంతో వాల్మీకిబోయలు అన్ని విధాల రిజర్వేషన్ కోల్పోయి ఆర్థిక ఇబ్బందులు పడుతున్నట్లు చెప్పారు. ఇప్పటికైనా ప్రభుత్వం వాల్మీకి ఎస్టీ పునరుద్ధరణ చేయాలని డిమాండ్ చేశారు. మదనపల్లె జరిగే శంఖారావ సభను విజయవంతం చేయడానికి వాల్మీకి, బోయలు గ్రామస్థాయి నుంచి పాల్గొనాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో కమిటీ గౌరవాధ్యక్షుడు నల్లబోతులు సుదర్శనబాబు, ఉపాధ్యక్షులు కృష్ణమూర్తి, గోవిందు, వర్కింగ్ ప్రెసిడెంట్ విజయమోహన్, ప్రధాన కార్యదర్శి మక్కిని గోపాల్, కోశాధికారి ముత్తరాశి హరికృష్ణ, నాయకులు గంపల గంగరాజు, లక్ష్మన్న, పూలకుంట్ల హరిబాబు, రఘు, చిప్పిలి చెంద్రాయప్ప, కృష్ణమూర్తి, చెన్నంవెంకటరమణ, కోట రమణ, కమలాకర్, చెన్నం నాగరాజు,రాష్ట్ర యువత అధ్యక్షుడు శ్రీనివాసులు పాల్గొన్నారు.

మోక్షగుండం సేవలు చిరస్మరణీయం

కురబలకోట, మార్చి 4: ఇంజనీరింగ్ రంగంలో సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య అందించిన సేవలు చిరస్మరణీయమని మిట్స్ వైస్ ప్రిన్సిపాల్ రామనాథమ్ పేర్కొన్నారు. మండలంలోని అంగళ్లు సమీపంలోని మిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం జాతీయ ప్రపంచ ఇంజనీర్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూల మాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మనదేశ ఔనత్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పారని కొనియాడారు. అనంతరం పోటీలను నిర్వహించి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో విభాగాధిపతులు దీపాంకరరాయ్, పవన్‌కుమార్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

క్షయవ్యాధిపై అవగాహన కలిగి ఉండాలి

నిమ్మనపల్లి, మార్చి 4: క్షయవ్యాధి పట్ల ప్రజలు అవగాహన కలిగి ఉండాలని వైద్యాధికారి రమేష్‌బాబు పేర్కొన్నారు. సోమవారం మండలంలోని రెడ్డివారిపల్లి జడ్పీహైస్కూల్‌లో క్షయ వ్యాధిపై విద్యార్థులు, తల్లిదండ్రులకు అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ నిరంతరాయంగా దగ్గు వస్తూ వుంటే వెంటనే డాక్టరును సంప్రదించి గళ్ల పరీక్షలు చేసుకోవాలన్నారు. వాల్మీకిపురం టీబీ యూనిట్ సభ్యులు, అంగన్వాడీలు, ఆశాలు పాల్గొన్నారు.

12 మంది జూదరుల అరెస్టు

ములకలచెరువు, మార్చి 4: స్థానిక రాజీవ్ కాలనీ సమీపంలో జూదం ఆడుతున్న 12 మందిని అరెస్టు చేసినట్లు సీఐ మధు, ఎస్ఐ తిప్పేస్వామి తెలిపారు. వారి వద్ద నుంచి రూ.11,200 స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. ఈ దాడుల్లో ఏఎస్ఐ నజీర్, సిబ్బంది పాల్గొన్నారు.

జనసేన పార్టీలో పలువురు చేరిక



యువకులను పార్టీలోకి ఆహ్వానిస్తున్న జనసేన నేత గంగారపు రామ్‌దాస్‌చౌదరి

మదనపల్లె, మార్చి 4: మదనపల్లె నియోజకవర్గంలోని మదనపల్లె, నిమ్మనపల్లె మండలాలకు చెందిన 60 మంది వివిధ పార్టీల నుంచి జనసేన పార్టీలో చేరారు. స్థానిక కమ్మవీధిలోని పార్టీ కార్యాలయంలో జనసేన రాయలసీమ కో-ఆర్డినేటర్ గంగారపు రామ్‌దాస్‌చౌదరి అధ్యక్షతన చేరిన వారికి ఆయన పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఇందులోభాగంగా అగ్గిపుల్లల ఫ్యాక్టరీ, ఇందిరానగర్, మాచిరెడ్డి గారిపల్లెలకు చెందిన ఆంజాద్, షంషీర్, సలీం, హరి, వెంకటేష్, నరసింహులు, భరత్, ఆది, మాలిక్, శివ, భాను, భరత్, రవి, నవీన్, తదితరులు పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి జంగాల శివరాం, రాష్ట్రచేనేత విభాగం ప్రధాన కార్యదర్శి అడపా సురేంద్ర, జిల్లా జాయింట్ సెక్రటరీలు సలావుల్లా, గజ్జల రెడ్డెప్ప, రూరల్ అధ్యక్షుడు గ్రానైట్ బాబు, రూరల్ ఉపాధ్యక్షుడు చంద్రశేఖర్, లవన్న, పట్టణం ఉపాధ్యక్షుడు పురం నగేష్, రూరల్ ప్రధాన కార్యదర్శి జంగాల గౌతమ్, సెక్రటరీ నాగవేణి, ప్రధాన కార్యదర్శి జవిలి మోహన్‌కృష్ణ, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

శేష వాహనంపై సిద్ధేశ్వరుడు ఊరేగింపు



కలకడ, మార్చి 4:కలకడ కామాక్షి సమేత సిద్దేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వామి, అమ్మవార్లను శేష వాహనంపై ఊరేగించారు. ఆర్యవైశ్య కులస్థుల ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఉత్సవ మూర్తులను ప్రత్యేకంగా అలంకరించి కోలాటాలు, మంగళవాయిద్యాల నడుమ గ్రామోత్సవం, అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో శ్రీనివాసప్రసాద్, అఖిలేష్, రవి, రమేష్, సుబ్బయ్య, రామకిషోర్, ఖదర్‌వలిశెట్టి పాల్గొన్నారు.

ప్రత్యేకాలంకరణలో నీలకంఠేశ్వరుడు



మదనపల్లె అర్బన్, మార్చి 4: నీరుట్టువారిపల్లెలోని నీలకంఠేశ్వరస్వామి ఆలయంలో సోమవారం స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించారు. అంతకు ముందు స్వామివారికి రుద్రాభిషేకం నిర్వహించారు శివరాత్రి మాసం కావడంతో అధికసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. భక్తుల కు ఆలయధర్మకర్త గుడిరామాంజులు ఆధ్వర్యంలో మదనపల్లెకు చెందిన కలిచెర్ల మహేస్‌నాయుడు, కలిచెర్ల మమత, హెహిత్‌కుమార్, మోక్షిత్, పరేష్, లక్ష్మీదేవి, అన్నదాన వితరణ చేశారు.

విరూపాక్ష స్వామికి విశేషపూజలు

పెద్దతిప్పసముద్రం మార్చి 4 :పీటీఎంలో వెలసిన ప్రసన్న పార్వతీ సమేత విరూపాక్షేశ్వర స్వామి ఆలయంలో ఆధ్యాత్మిక వేత్త సనగరం పట్టాభిరామయ్య ఆధ్వర్యంలో స్వామి వారికి విశేషపూజలు నిర్వహించారు. ఉదయం స్వామి వారికి అభిషేక పూజలు నిర్వహించారు. కార్యక్రమానికి అదిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయంలో మూడు రోజుల పాటు నిర్వహించే కార్యక్రమాల్లో భాగంగా మొదటి శుక్రవారం 8న ఉదయం 6 గంటలకు స్వామి వారికి పంచామృతాభిషేకం, ఏకవార రుద్రాభిషేకం, మహామంగళారతితో పాటు తీర్థప్రసాద వినియోగం ఉంటుందన్నారు. సాయంత్రం 6 గంటలకు స్వామి వారికి విశేషపూజలు నిర్వహిస్తారు.

తాగునీటి సమస్యను పరిష్కరించండి

మదనపల్లె, మార్చి 4: పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో నెలకొన్న తాగునీటి సమస్యను పరిష్కరించాలని స్థానికులు మున్సిపల్ కమిషనర్ కె.ప్రమీలను కోరారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో సోమవారం కమిషనర్, మున్సిపల్ చైర్‌పర్సన్ వి.మనూజ అధ్యక్షతన స్పందన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజల నుంచి వారిద్దరు వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా చంద్రాకాలనీ, మంజునాథ్‌కాలనీ, గురుకుల పాఠశాల ఏరియా, ముజీబ్‌నగర్, జగన్నకాలనీ నుంచి మహిళలు వేర్వేరుగా మున్సిపల్ కార్యాలయానికి చేరుకుని కమిషనర్, చైర్‌పర్సన్‌కు వినతిపత్రం అందజేశారు. తమకు పదిరోజులకోసారి నీటిసరఫరా చేస్తున్నారని, వచ్చే నీరు కూడా గంటకు మించి రావడం లేదని వాపోయారు. అలాగే కాలువలు, రోడ్లు, వీధిలైట్లు లేక తాము ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. వాటిపై వెంటనే చర్యలు చేపట్టాలని లేకుంటే ఆందోళన చేస్తామని హెచ్చరించారు. దీనిపై స్పందించిన కమిషనర్, చైర్‌పర్సన్‌లు చర్యలు తీసుకోవాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఆర్‌వో నాగేశ్వరరావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ శివయ్య పాల్గొన్నారు.

దాడిలో గాయపడ్డ బాధితులకు పరామర్శ



ఆస్పత్రిలో లక్ష్మమ్మను పరామర్శిస్తున్న షాజహాన్‌బాషా



బాధితురాలితో మాట్లాడుతున్న జనసేన నేత రామ్‌దాస్‌చౌదరి

మదనపల్లె/ టౌన్, మార్చి 4: కన్న కొడుకు దాడిలో తీవ్రంగా గాయడిన వృద్ధదంపతులు వెంకటరమణారెడ్డి, లక్ష్మమ్మలను మదనపల్లె టీడీపీ నేత,మాజీ ఎమ్మెల్యే షాజహాన్‌బాషా పరామర్శించారు. స్థానిక ప్రభుత్వాస్పత్రిలో చికిత్స పొందుతున్న లక్ష్మమ్మను పరామర్శించిన షాజహాన్‌బాషా మాట్లాడుతూ ఆస్తి కోసం కన్న తల్లిదండ్రులను దారుణంగా కొట్టిన శ్రీనివాసులురెడ్డిపై కఠినంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఇలాంటి సంఘటనలు పున రావృతం కాకుండా ప్రభుత్వం, పోలీసులు చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే ఏపీ సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మునిగోపాలకృష్ణ, జిల్లా ఉపాధ్యక్షుడు జగన్‌మోహన్, బ్యాంకు రమణ, ప్రొఫెసర్ శ్రీనివాసులు, కృష్ణమూర్తి ప్రభు త్వాస్పత్రికి వచ్చి గాయపడ్డ లక్ష్మమ్మను పరామర్శించారు. సీనియర్ సిటిజన్స్ చట్ట ప్రకా రం నిందితుడిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కాగా మదనపల్లె పట్టణం అయోధ్యనగర్‌లో భూ వివాదంతో కుమారుని నుంచి దాడికి గురైన బాధితులను జన సేన నేత గంగారపు రామ్‌దాస్‌చౌదరి పరామర్శించారు. స్థానిక జిల్లా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న దంపతులు వెంకటరమణారెడ్డి, లక్ష్మమ్మలపై వారి కుమారుడు శ్రీనివా సులురెడ్డి దాడి చేసిన విషయం తెలిసిందే. నేపథ్యంలో దంపతులు జిల్లా ఆసుపత్రిలో చికిత్స పొందుతుం డగా, సోమవారం రామ్‌దాస్‌చౌదరి వారిని పరామర్శించి, రూ.5వేలు ఆర్థి క సాయం చేశారు. ఈ కార్యక్రమం లో జనసైనికులు అడపా సురేంద్ర, తాళ్ల హిమగిరి, గ్రానైట్ బాబు, లవన్న, రాజారెడ్డి, పురం నగేష్, తదితరులు ఉన్నారు.

'మాజీ ఎమ్మెల్యే శంకర్‌కు న్యాయం చేయండి'

పెద్దమండ్యం, మార్చి 4: తంబళ్లపల్లి మాజీ ఎమ్మెల్యే శంకర్‌యాదవ్ న్యాయం చేయాలంటూ ఆయన మద్దతుదారులు డిమాండ్ చేశారు. ఆమేరకు పెద్దమండ్యం లో సోమవారం మండల టీడీపీ కన్వీనర్ జిట్టా వెంకటరమణ ఆధ్వర్యంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మండల టీడీపీ కన్వీనర్ మాట్లాడుతూ శంకర్‌యాదవ్‌ను తంబళ్లపల్లి టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా రెండో జాబితాలో ప్రకటించాలని డిమాండ్ చేస్తూ శాంతియుత నిరసన తెలిపినట్లు వెల్లడించారు. రాజంపేట పార్లమెంట్ ఎస్టీ సెల్ అధ్యక్షుడు నటరాజ్‌నాయక్, సుదర్శన్‌రెడ్డి, మండల టీడీపీ ఉపాధ్యక్షుడు నారా శ్రీనివాసులు, నాయకులు బిక్కా మధుకరయాదవ్, మైసూరి శ్రీనివాసులు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీలోకి మాజీ సర్పంచ్ సహా పలువురు చేరిక



కిశోర్ సమక్షంలో టీడీపీలో చేరిన ఎర్రగుంటపల్లె మాజీ సర్పంచ్, తదితరులు

పీలేరు, మార్చి 4: పీలేరు మండలం ఎర్రగుంటపల్లె పంచాయతీ మాజీ సర్పంచ్ కృష్ణమ్మ, ఆమె భర్త ధర్మరాజు, వార్డు సభ్యుడు గుని నారాయణ రాజు సహా పలువురు టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నల్లారి కిశోర్ కుమార్‌రెడ్డి స్వగ్రామం నగరిపల్లెలో జరిగిన కార్యక్రమంలో వారికి ఆయన కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వారితోపాటు ఎర్రగుంటపల్లె పంచాయతీకి చెందిన 70 కుటుంబాలు టీడీపీలో చేరాయి. ఈ సందర్భంగా కిశోర్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలోనే బీసీలకు ప్రాధాన్యత ఉంటుందన్నారు. వారిని పార్టీలోకి తెచ్చిన ఎర్రగుంటపల్లె నాయకులు అమరనాథరెడ్డి, ప్రభాకర్ రాజులను కిశోర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు లక్ష్మీకర, కప్పరం చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

కలికిరిలో: మండలంలోని మొరంకిందపల్లె పంచాయతీకి చెందిన నాయునిచెర్వుపల్లె, మొరంకిందపల్లె, అరవవాండ్లపల్లె తదితర గ్రామాలకు చెందిన 50 కుటుంబాల వారు టీడీపీలో చేరారు. ఆదివారం రాత్రి వారంతా టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నల్లారి కిశోర్‌కుమార్ రెడ్డి సమక్షంలో పసుపు కండువాలు కప్పుకుని టీడీపీలో చేరుతున్నట్లు ప్రకటించారు. స్థానిక టీడీపీ నాయకులు భాస్కర్ రెడ్డి, మల్లికార్జున నాయుడు, సుధాకర్ నాయుడు తదితరుల ఆధ్వర్యంలో ఈ చేరికలు జరిగాయి. పత్తేగడ సర్పంచు ఎల్లయ్య, భాస్కర తదితరులు కూడా పాల్గొన్నారు.

కిశోర్‌కు మద్దతు తెలిపిన ట్రాన్స్‌జెండర్లు

పీలేరు, మార్చి 4: పీలేరు ఇందిరమ్మ కాలనీకి చెందిన 15 మంది ట్రాన్స్‌జెండర్లు టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నల్లారి కిశోర్ కుమార్‌రెడ్డికి మద్దతు తెలిపారు. వారందరూ సోమవారం కిశోర్ స్వగ్రామం నగరిపల్లెకు చేరుకుని తమ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా కిశోర్ కుమార్‌రెడ్డి మాట్లాడుతూ గతంలో చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ట్రాన్స్ జెండర్లకు కూడా ఎన్టీఆర్ గృహాలు కల్పించారని, తాము అధికారంలోకి రాగానే ఆ పథకా న్ని కొనసాగిస్తామన్నారు. కార్యక్రమంలో పీలేరు పట్టణ తెలుగు యువత అధ్యక్షులు కంచి సూరి, వారణాశి పవన్ కుమార్ రెడ్డి, రాజేశ్, ట్రాన్స్‌జెండర్లు షమీరా, ప్రియ, కుషి, తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ పంచిన చీర కాల్చివేత

కలికిరి, మార్చి 4: టీడీపీ నాయకుడి ఇంటికే కొందరు వైసీపీ నాయకులతో వెళ్లి చీరను అందజేసిన వలంటీరు ముందే నిప్పంటించి కాల్చి వేశారు. ఈ సంఘటన సోమవారం కలికిరి మండలంలోని సంద్రావారిపల్లె పంచాయతీ తొగటపల్లెలో జరిగింది. స్థానిక వలంటీరు మడక గంగాదేవి వైసీపీ నాయకులతో కలిసి గ్రామంలో చీరల పంపిణీ చేసింది. పనిలో పనిగా స్థానిక టీడీపీ నాయకుడు ప్రేమనాథ రెడ్డి ఇంటికెళ్లి చీరను అందజేసింది. ప్రేమనాథ రెడ్డి సతీమణి మాజీ ఎంపీటీసీ గోరంట్ల రెడ్డిరాణి చీర తీసుకొనేందుకు నిరాకరించి ఇంటి నుంచి వెళ్లిపోవాలని వలంటీరు, ఇతర వైసీపీ నాయకులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అయినా వలంటీరు గంగాదేవి బలవంతంగా ప్రేమనాథ రెడ్డి చేతిలో చీర పెట్టడంతో ఆయన ఆగ్రహంతో ఊగిపోయారు. ప్రభుత్వ జీతం తీసుకుంటూ ఇలా పార్టీ తరఫున చీరలు ఎలా పంచుతావని నిలదీశారు. ఆ వెంటనే రెడ్డి రాణి కూడా కలుగజేసుకుని తమకే చీర పంచడం ఏంటని ఆగ్రహం వ్యక్తం చేస్తూ చీరకు నిప్పంటించి కాల్చివేశారు ఈ సంఘటన స్థానికంగా చర్చనీయాంశమైంది.

పోలింగ్ కేంద్రాల వద్ద అసౌకర్యాలు లేకుండా చూడాలి



బాబుకాలనిలో పోలింగ్‌స్టేషన్ వద్ద సూచనలిస్తున్న ఆర్డీవో హరిప్రసాద్

మదనపల్లె టౌన్, మార్చి 4: మదనపల్లె నియోజకవర్గంలోని అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లకు ఎలాంటి అసౌకర్యాలు లేకుండా చర్యలు చేపట్టాలని ఆర్డీవో హరిప్రసాద్ ఆదేశించారు. సోమవారం మండలంలోని పోతబోలు, బాబుకాలని, ఈశ్వరమ్మ కాలనీలోని పోలింగ్ కేంద్రాలను ఆర్డీవో తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలింగ్‌స్టేషన్‌ల ముఖద్వారం వద్ద తప్పనిసరిగా ఆయా పోలింగ్‌స్టేషన్‌ల నెంబర్లు రాయాలన్నారు. దివ్యాంగులకు అనుకూలంగా ర్యాంపులు నిర్మిచండంతో పాటు, పోలింగ్ కేంద్రాల్లో గాలి, వెలుతురు వచ్చేలా చర్యలు చేపట్టాన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రమాదేవి, సర్వేయర్ సుబ్రమణ్యం, ఆర్ఐ రెడ్డెప్ప, వీఆర్‌వోలు పాల్గొన్నారు.

ఆస్థిని ఆక్రమిస్తున్నారంటూ స్పందనలో ఫిర్యాదు

మదనపల్లె టౌన్, మార్చి 4: మదనపల్లెకు చెందిన ఓ నాయకుడికి చెందిన ఇంటి స్థలాన్ని తంబళ్లపల్లె నియోజకవర్గానికి చెందిన కొందరు వ్యక్తులు దౌర్జన్యం చేసి ఆక్రమిస్తున్నారని స్పందనలో మదనపల్లె ఆర్డీవోకు ఫిర్యాదు చేశారు. సోమవారం స్థానిక సబ్ కలెక్టరేట్ వద్ద సీపీఐ నాయకులు కృష్ణప్ప, సాంబశివతో వచ్చిన మదనపల్లె వైసీపీ నాయకులు రేపన నాగరాజు మాట్లాడుతూ కురబలకోట మండలం చింతమాకులపల్లె గ్రామం లేఅవుట్ 859లోని ప్లాట్ నెంబర్ 13లో తమకు ప్రభుత్వం ఇంటి పట్టా ఇచ్చిందన్నారు. ఇప్పుడు తమ స్థలం పక్కనే హైవే వెళుతుండటంతో తంబళ్లపల్లె నియోజకవర్గానికి చెందిన వైసీపీ గ్రామ ప్రజాప్రతినిధి, మరో ఐదుగురు కలసి తమ స్థలాన్ని దౌర్జన్యం చేసి ఆక్రమించుకున్నారని దీనిపై విచారించి చర్యలు తీసుకోవాలని కోరారు. కాగా మదనపల్లె సబ్‌కలెక్టరేట్‌లో నిర్వహించిన స్పందన కార్యక్రమానికి ఎక్కువగా ప్రజల నుంచి భూ సమస్యలపైనే అర్జీలు వచ్చాయి. ఆర్డీవో హరిప్రసాద్ క్యాంపునకు వెళ్లడంతో సబ్‌కలెక్టరేట్ డీటీ కుమారి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. 38 మంది తమ సమస్యలపై స్పందనలో అర్జీలు అందజేశారు.

అర్హులైన ఆరుగురికి ఉద్యోగాలు ఇవ్వాల్సిందే..

మదనపల్లె టౌన్, మార్చి 4: మదనపల్లె బీటీ కళాశాలకు దశాబ్దాలుగా సేవలందించిన అర్హులైన ఆరుగురు కంటింజెంట్ ఉద్యోగులకు పర్మనెంట్ ఉద్యోగాలు ఇచ్చే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆర్ఎస్ఎఫ్ అధ్యక్షుడు ఉత్తన్న, బీవైఎస్ అధ్య క్షుడు పునీత్ బీటీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఆనందరెడ్డిని కోరారు. సోమవారం కళాశాలలో సమావేశం జరుగుతోందని తెలుసుకున్న విద్యార్థి సంఘాల నాయకులు అక్కడికి చేరుకుని ప్రిన్సిపాల్‌తో వాగ్వాదానికి దిగారు. అర్హులకు న్యాయం చేయకుండా మిగిలిన వారికి ఉద్యోగాలు ఎలా ఇస్తారని నిలదీశారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో సమాచారం అందుకున్న వన్‌టౌన్ ఎస్ఐ హరిహర ప్రసాద్ అక్కడికి చేరుకుని ప్రిన్సిపాల్‌తో చర్చించారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు మాధవ్, చిరంజీవి పాల్గొన్నారు.